
నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 01, జూన్ 2025 16 పేజీలు



# అధికారులు.. అప్రమత్తం




## కోవిడ్ కొత్త వేరియంట్ కట్టడికి చర్యలు

- ఐసోలేషన్ వార్డుల ఏర్పాటు
- అందుబాటులోకి ఆక్సిజన్ ప్లాంట్లు
- కొత్త వేరియంట్లు ప్రమాదకరం కాదంటున్న వైద్యాధికారులు
- స్వీయ నియంత్రణ పాటించాలని సూచన

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ప్రజల్లో కరోనా కొత్త వేరియంట్ భయాందోళనలను కల్పిస్తుంది. దేశంలో ని పలు రాష్ట్రాల్లో ఇప్పటికే కరోనా కొత్త వేరియంట్ కేసులు నమోదవుతున్నాయి. 2019 సంవత్సరంలో మొదటిసారిగా కరోనా దేశంలో వ్యాప్తి చెందిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఎంతోమంది కరోనా వ్యాధికి గురై మృత్యువాత పడ్డారు. కరోనా వైరస్ అదుపులోకి రావడానికి రెండు నుంచి మూడు సంవత్సరాలు పట్టింది. నాలుగైదు సంవత్సరాల తర్వాత కరోనా కొత్త వేరియంట్ వస్తుండడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. కరోనా కొత్త వేరియంట్ వ్యాప్తి చెందకుండా వైద్య ఆరోగ్యశాఖ చర్యలు తీసుకుంటుంది. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డాక్టర్లు అంటున్నారు. ప్రభుత్వం మాత్రం వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమావేశాలు నిర్వహించి కొత్త వేరియంటు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు పాటించాలని అంతా అలర్ట్ గా ఉండాలని సూచించింది.

2 లో..



# సన్న బియ్యం పంపిణీలో.. సవాలక్ష కొర్రీలు

- బియ్యం పొందాలంటే ఆరు సార్లు వేలి ముద్ర వేయాల్సిందే
- నేటి నుంచే ముందస్తు మూడు మాసాల సన్నబియ్యం పంపిణీ
- మారిన ఈ-పాస్ విధానంతో డీలర్లు ఆగమాగం..
- క్షేత్ర స్థాయిలో రేషన్ డీలర్లకు తప్పని తిప్పలు
- సర్వర్ మొరాయిస్తే మరింత గందరగోళం
- వెంటాడుతున్న సాంకేతిక సమస్యలు

భువనగిరి – ప్రభాతవార్త

నేటి నుంచి ప్రతిష్టాత్మకంగా రేషన్ షాపుల్లో ప్రతిష్టాత్మకంగా మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీలో సవాలక్ష కొర్రీలు ఎదురు కానున్నాయి. ఒక రేషన్ కార్డు లబ్దిదారుడు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ బియ్యంను పొందాలంటే ఒక కార్డు దారుడు ఆరు సార్లు బయో మెట్రిక్ మిషన్‌పై వేలి ముద్రలు వేయాల్సిందే. అది కూడా ఒక లబ్దిదారుడు రేషన్ బియ్యం తీసుకుంటే తప్పా మరల బయోమెట్రిక్‌పై వేలి ముద్ర వేసినా ప్రయోజనం లేదు. దేశంలోనే ప్రప్రధమంగా ప్రజా పంపిణీ వ్యవస్థలో ఒకేసారి మూడు

2 లో..

## జూన్ 3 నుండి 20 వరకు జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి






















# అధికారులు అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి..)

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహ సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్త మయ్యారు. గతంలో ఈ వైరస్ హారర్ సినిమాల భయపెట్టింది. ప్రస్తుతము కొత్త వేరియంట్ తీవ్రత మాత్రం కాస్త తక్కువ అని అంటున్నారు. ఇప్పటికే దేశంలోని ఢిల్లీ, మహారాష్ట్ర, కేరళ, ఆంధ్ర రాష్ట్రాలలో పలు కరోనా కేసులు నమోదు అయ్యాయి. తెలంగాణలో కూడా నమోదు అవుతుండడంతో అధికారులు అలర్ట్ అయ్యారు. ప్రస్తుతము భారతదేశంలో ఎన్. బి.1.8.1, ఎల్ ఎఫ్ 07, జె ఎన్ ఒకటి వంటి వేరియంట్లు ఎక్కువగా వ్యాప్తిలో ఉన్నాయి. ఎన్ బి 1.8.1, ఎల్ ఎఫ్ 07 వేరియంట్లను ప్రపంచ ఆరోగ్య సంస్థ జాగ్రత్తగా గమనిస్తూ వేరియంట్స్ అండర్ మానిటరింగ్ గా చెప్పింది. ఈ వేరియంటు అన్నింటిలోనూ జేఎన్ 1 చురుగ్గా వ్యాప్తి చెందుతుంది. ఇది బిఏ 2.86 నుంచి ఆవిర్భవించినట్లు తెలుస్తుంది. ఈ వేరియంటు వేగంగా వ్యాపించినప్పటికీ రోగులు ఆసుపత్రులలో చేరాల్సిన అవసరము తక్కువగానే ఉందని అంటున్నారు. ఈ వైరస్ తో వచ్చే జ్వరం , ఇతర పరిణామాలు చాలావరకు వాటంతటవే తగ్గిపోతున్నాయి. గతంలో వచ్చిన ఒమిక్రాన్ వైరస్ నుంచి మూటేట్ అయినవే. అంతగా ప్రమాదము ఉండదని డాక్టర్లు అంటున్నారు. లక్షణాల తీవ్రత ఎక్కువగా ఉంటే బాధితులను వీలైనంత త్వరగా తరలించాల్సిందే. 60 సంవత్సరాలు పైబడ్డవృద్ధులు క్రానిక్ అన్ కంట్రోల్, బ్రాంకియల్, ఆస్తమా, డయాబెటిస్, ఇమ్యూనిటీ తక్కువగా ఉన్నవారు మినహా మిగతా వారికి ఈ వేరియంటు అంత ప్రమాదకరం కాదని అంటున్నారు. అయినప్పటికీ నిర్లక్ష్యం చేయవద్దని సూచిస్తున్నారు. ప్రస్తుత వేరియంట్ల లక్షణాలు కూడా గతంలో లాగే ఉంటాయి. జ్వరం దగ్గు గొంతు నొప్పి ముక్కు కారడం, డయేరియా వంటి లక్షణాలు కనిపిస్తాయి. గతంలో పాటించాల్సిన జాగ్రత్తలు ఈసారి పాటిస్తే బాగుంటుందని డాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మాస్క్ తప్పనిసరిగా వేసుకోవాలని చేతులు తరచుగా సబ్బుతో కడుక్కోవాలని శానిటైజర్లు ఉపయోగించాలని భౌతిక దూరాలు పాటించటం మంచిదని అంటున్నారు. లక్షణాలు కనిపించిన వారు మాత్రం వెంటనే పరీక్షలు చేయించుకుంటే మంచిదని అంటున్నారు. ఈ వేరియంటుకు సాధారణంగా మందులు ఉండవు. కాకపోతే లక్షణాలను బట్టి చికిత్స అందిస్తారు. జ్వరం, ఒళ్ళు నొప్పులు, గొంతు నొప్పి తదితర లక్షణాలు ఉంటే అందుకు తగ్గట్టుగా మందులను అందజేస్తారు. ఆక్సి జన్ మోతాదులు తగ్గుతున్నట్లు అనుకుంటే వెంటనే ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలి. చాలామందిలో కొత్త వేరియంట్ లక్షణాలు కనిపించడం లేదని అంటున్నారు. ఇది ఇలా ఉండగా కొత్త వీరి అంటూ వ్యాప్తి చెందకుండా ఉండేందుకు సూర్యాపేట జిల్లాలోని హుజూర్నగర్, సూర్యాపేటలో ఐసోలేషన్ వార్డులు ఏర్పాటు చేశారు. ఆక్సిజన్ ప్లాంట్లు కాన్సన్ట్రేటర్ లను వినియోగంలోకి తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. ఆర్ డి పి సి ఆర్, రాపిడ్ కిట్లు, మందుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. స్వీయ నియంత్రణ పాటించాలని డాక్టర్లు అంటున్నారు. సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్లు అందుబాటులో ఉన్నాయి. అదేవిధంగా కరోనా పరీక్షలకు సంబంధించి ఆర్ డి పి సి ఆర్ రాపిడ్ కిట్లు మందుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఒక వార్డులో 20 బెడ్లతో ప్రత్యేక ఐసోలేషన్ వార్డును ఏర్పాటు చేశారు. కరోనా పాజిటివ్ వచ్చినవారికి ఈ వార్డులో చికిత్స చేస్తారు. కరోనా నివారణకు కావాల్సిన మందులను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు. కోదాడలో ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా జ్వరము తీవ్ర కోవిడ్ లక్షణాలతో రోగులు వస్తే ప్రత్యేకంగా ఉంచడానికి వైద్యశాలలో ఒక గది ఉండడంతో చికిత్స అందించేందుకు వైద్య సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు. కోదాడ వైద్యశాలలో ఆక్సిజన్ ప్లాంట్ కూడా అందుబాటులో ఉంచారు. జిల్లాలో ఎక్కడ కరోనా కేసులు నమోదు కాలేదు. వైద్యాధికారులు మాత్రం వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది అప్రమత్తమయింది. హుజూర్నగర్ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి వైద్యులు అప్రమత్తమై మూడు ఐసోలేషన్ వార్డులను ఏర్పాటు చేశారు. ఒక్కొక్క వార్డులో మూడు బెడ్స్ చొప్పున 9 బెడ్లు సిద్ధంగా ఉంచారు. ఆక్సిజన్, సిలిండర్, కాన్సన్ట్రేటర్లను అందుబాటులో ఉంచారు. అదేవిధంగా తుంగతుర్తి మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో కరోనా చికిత్స నిమిత్తం చర్యలు తీసుకుంటున్నారు. ప్రత్యేకంగా ఆసుపత్రిలో ఒక హాల్ ఏర్పాటు చేశారు. బెడ్స్, ఆక్సిజన్ సిలిండర్లు, రాపిడ్ కిట్లు, అందుబాటులో ఉంచారు. కరోనా చికిత్సలకు సంబంధించి మందులను అందుబాటులో ఉంచుతున్నారు. నడిగూడెం సామాజిక ఆరోగ్య కేంద్రంలో కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. 16 పడకల ఆసుపత్రి కావడంతో రోగులకు కావలసిన అన్ని వసతులు ఉన్నాయి. అదేవిధంగా నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలలో కూడా వైద్య శాఖ అధికారులు అప్రమత్తమవుతున్నారు. ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్య సిబ్బంది సూచిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ దేశవ్యాప్తంగా కరోనా కేసులు నమోదు అవుతున్న నేపథ్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖ అలర్ట్ అయింది.

# సన్నబియ్యం పంపిణీలో సవాలక్ష కొర్రీలు

(మొదటి పేజీ తరువాయి..)

మాసాల రేషన్ బియ్యంను పంపిణీ చేయడం ఇదే ప్రప్రథమం. ఇంతటి ప్రతిష్టాత్మకంగా అడుగులు వేసిన ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎదురౌతున్న సాంకేతిక సమస్యలను పరిష్కరించే వైపు అడుగులు వేయకుండా ఈ-పాస్ విధానాన్ని అమలు చేస్తుంది. దీంతో అటు రేషన్ డీలర్లు, ఇటు వినియోగదారులు ఈ-పాస్ విధానంలో నెలకొంటున్న సాంకేతిక సమస్యలతో అనేక తిప్పలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ-పాస్ మెషన్లో సర్వర్ మొరాయిస్తే ఆ రేషన్ డీలర్ పడే కష్టాలు అన్నీ.. ఇన్నీ కావు. గతంలో ఒక రేషన్ కార్డు లబ్ధిదారుడు వేలి ముద్ర వేస్తే ఆ కుటుంబానికి సంబంధించిన బియ్యం ఒకే సారి తీసుకునే విధానం ఉండేది. నేటి నుంచి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా బియ్యంను పొందే వినియోదారులు కేంద్ర ప్రభుత్వం యూనిట్ ఒక్కంటికి ఇచ్చే 5 కిలోలకు ఒకసారి, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే మరో కిలో బియ్యంకు బయో మెట్రిక్ మిషన్పై వేలి ముంద్ర వేయాల్సి వస్తుంది. అది కూడా మధ్యలో మరో వినియోగదారుడితో బయో మెట్రిక్ మిషన్పై వేలి ముద్ర వేస్తే తప్పా రెండో సారి వేలి ముద్రలు ఈ-పాస్ మిషన్ తీసుకోలేని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం ఇచ్చే జూన్, జులై, ఆగష్టు మాసాలకు చెందిన బియ్యంను పొందాలంటే సదరు వినియోగదారుడు ఆరు పర్యాయాలు బయో మెట్రిక్పై రేషన్ డీలర్ల వద్ద వేలి ముద్రలు వేయక తప్పదు. ఒకేసారి మూడు నెలల రేషన్ బియ్యం పొందుతామన్న సంతోషం ఎంత ఉందో అంతే మొత్తంలో బయో మెట్రిక్ విధానంలో సమస్యలు ఎదుర్కొనక తప్పదు. సమసయ్యలను అదిగమించేందుకు సంబంధిత అధికారులు చొరవ చూపాల్సిందే.

రేషన్ బియ్యం పంపపిణీపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మూడు నెలల కోటాను ఒకే సారి జూన్ మాసంలో పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఆయా రాష్ట్రాలకు కేటాయించిన బియ్యం నిల్వలను వెంటనే లిఫ్ట్ చేయాలని, నెలాఖరు నాటికి లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు గోదాముల నుంచి రేషన్ షాపులకు తరలించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు కేంద్ర, ఆహార, ప్రజా పంపిణీ శాఖ అన్ని రాష్ట్రాలకు ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఎన్నడూ లేని విధంగా మూడు నెలల బియ్యం పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వం హుటా హుటీన నిర్ణయం తీసుకోవడంపై రాష్ట్రంలో ప్రత్యేక చర్చకు దారి తీసింది. కరోనా సమయంలో సైతం ముందస్తు పంపిణీ చేయలేదు. యుద్ధ విపత్కర సమయంలో మాత్రమే ప్రజలకు ఆహార కొరత లేకుండా ఉండేందుకు ముందస్తు పంపిణీ నిర్ణయం తీసుకుని పరిస్థితులు ఉన్నాయని, రానున్న వర్షాకాలంతో పాటు ప్రతికూల వాతావరణ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రజా పంపిణీ వ్యవస్థకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్లుగా విశ్వసనీయ సమాచారం.

వినియోగదారులకు సన్నబియ్యం ముందస్తుగా పంపిణీ చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం సక్రమంగానే ఉన్నా క్షేత స్థాయిలో పంపిణీ చేయడంలో రేషన్ డీలర్లకు తలనొప్పిగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ఈ-పాస్ మిషన్ల ద్వారా బియ్యం, ఇతర నిత్యవసర సరుకుల పంపిణీ చేపట్టింది. నూరు శాతం పారదర్శకంగా పంపిణీ వ్యవస్థను చేపట్టడంతో దేశంలోనే తెలంగాణ ప్రజా పంపిణీ వ్యవస్థ అగ్రస్థానంలో నిల్చింది. ఈ-పాస్ మిషన్లో వినియోగారుడి రేషన్ కార్డు నెంబర్ లేదా ఆధార్ కార్డును నమోదు చేయడంతో ఆ కార్డులోని కుటుంబ సభ్యుల వివరాలు వచ్చేవి. అందులో పేరును ఎంపిక చేసుకుని రేషన్ డీలర్ సరుకులను పంపిణీ చేసేవారు. కానీ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిన నాటి నుంచి రేషన్ డీలర్లకు సమస్యలు ప్రారంభమయ్యాయి. ఈ-పాస్ మిషన్లు ఎప్పటికప్పుడు సర్వర్ ఆధునీకరణ పేరా పెనుమార్పులు తీసుకురావడంతో రేషన్ డీలర్లతో పాటు వినియోగదారులకు సైతం సవాల్గా మారింది. తాజాగా కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీలో ఈ -పాస్ మిషన్ను అప్డేట్ చేశారు. దీంతో తొలుత రేషన్ కార్డు నెంబర్ లేదా ఆధార్ నెంబర్ను నమోదు చేయడంతో ఆ కార్డుకు చరవాణి నెంబర్ లింకు అడుగుతుంది. చరవాణిని లింకు చేసిన తర్వాత వినియోదారుడి వేలు ముద్ర లేదా ఐరిష్ తీసుకుంటుంది. ఆ తర్వాత పథకం ఎంపిక చేసుకుని కార్డు దారుడికి ప్రభుత్వం మంజూరు చేసిన బియ్యంను తూకం మిషన్తో బ్లూటూత్ లింకు ద్వారా తూసం వేసి పంపిణీ చేయాల్సి ఉంది. ఇక్కడే వినియోగదారుడికి, రేషన్ డీలర్లకు పెద్ద సమస్య వచ్చి పడింది.

### సమస్య అంతా ఇక్కడే..

వినియోగదారుడు రేషన్బియ్యం తీసుకునేందుకు వచ్చిన సమయంలో మూడు నెలల కోటా జారీ చేస్తున్న సందర్భంగా మాసాన్ని ఎంపిక చేసుకుని సరుకులను అందించే అవకాశం ఉంది. ఇందులో ఉదాహరణకు నలుగురు సభ్యులతో కూడిన రేషన్ కార్డు వినియోగదారుడికి నెలకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే బియ్యం మొత్తం 24 కిలోలు వస్తాయి. సదరు 24 కిలోల బియ్యం పంపిణీ చేయాలంటే ఆ వినియోగదారుడికి కేంద్ర ప్రభుత్వం (పిహెచ్హెచ్) కార్డు దారులకు ఇచ్చే 20 కిలోల బియ్యం ఒకసారి తూకం వేసి కొట్టాలి. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే 4 కిలోలను మరోసారి తూకం వేసి కొట్టాలి. అంటే జూన్ మాసంకు వచ్చే సరికి ఒక కార్డు దారుడికి రెండేసి సార్లు, ఇలా జూన్, జులై, ఆగష్టు మాసాలకు కలిపి ఆరు సార్లు బయో మెట్రిక్ తీసుకుని బియ్యం బ్లూటూత్ కాంటాతో తూకం చేసి ఇవ్వాల్సి ఉంది. ఒక్క కార్డు ఆరు సార్లు వెనువెంటనే కొట్టే అవకాశం లేకపోవడంతో వినియోగదారులకు తిప్పలు, డీలర్లకు అవస్థలు తప్పడం లేదుటన్నట్లు ఉంది. ఇలా ఒక్క రేషన్ షాపుకు సుమారుగా 500 రేషన్ కార్డులు ఉంటే సరాసరి పిహెచ్హెచ్ కార్డులు 300లు ఉంటాయి. ఇలా 300 కార్డు దారులకు పూర్తి స్థాయిలో మూడు మాసాలకు బియ్యం పంపిణీ చేయాలంటే 1800 సార్లు బమో మెట్రిక్ తీసుకోవాల్సి ఉంది. అంటే రేషన్ డీలర్లకు బియ్యం పంపిణీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయంతో నాలుగింతల పనిభారం పెరిగినట్లైంది.

### రేషన్ కార్డుల ప్రాధాన్యత..

రేషన్ కార్డు అనేది ఎంత ముఖ్యమో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ సంక్షేమ పథకాలు పొందేందుకు రేషన్ కార్డు అడుగుతారు. ప్రస్తుతం తెలంగాణలో కొత్త రేషన్ కార్డులపైనే ప్రత్యేక చర్చ కొనసాగుతుంది. ప్రభుత్వం అందిస్తున్న ఆరు సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకుంటున్నారు. ప్రజా పాలన పేరిట దరఖా స్తులు స్వీకరించారు. దానికి రేషన్ కార్డు, ఆధార్ కార్డులను మాత్రమే తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే లక్షల మంది కొత్త రేసన్ కార్డులు ఇవ్వాలని కోరుతున్నారు. ఏళ్ల తరబడి కొత్త రేష న్ కార్డులు ఇవ్వలేదని, ఇప్పుడు రేషన్ కార్డులు ఇచ్చిన తర్వాత ఆరు గ్యారంటీలకు దరఖాస్తులు స్వీకరించాలని డిమాండ్ లేకపోలేదు. అయితే దేశంలో జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రకారం సబ్సిడీ దరఖాలకు ఆహార ధాన్యాలు కొనుగోలు చేయవచ్చు.

### రేషన్ కార్డులు మూడు రకాలు..

2013లో జాతీయ ఆహార భద్రతా చట్టం అమల్లోకి వచ్చింది. దేశంలోని ఆయా రాష్ట్రాలు అర్హత కలిగిన కుటుంబాలకు మూడు రకాల రేషన్ కార్డులను జారీ చేసింది.

1. అత్యోదయ అన్న యోజన రేషన్ కార్డు..

అంత్యోదయ అన్న యోజన రేషన్ కార్డులను రాష్ట్ర ప్రభుత్వాలు స్థిరమైన ఆదాయం లేని పేద కుటుంబాలకు జారీ చేస్తాయి. రిక్షా కార్మికులు, దినసరి కూలీలు వంటి వారి జాబితాలోకి వస్తారు. నిరుద్యోగులు, మహిళలు, వికలాంగులు, వితంతువులు, వృద్ధులకు కూడా ఈ కార్డును జారీ చేస్తారు. ఈ కార్డులు కలిగిన ప్రతి కుటుంబానికి నెలకు 35 కిలోల బియ్యం, కిలో పంచదారను అందిస్తారు.

2. ప్రయారిటీ హౌస్ హోల్డ్ రేషన్ (పిహెచ్హెచ్) కార్డు..

అంత్యోదయ అన్న యోజన కార్డు పరిధిలోకి రాని కుటుంబాలు ప్రియారిటీ హౌస్ హోల్డ్ పరిధిలోకి వస్తాయి. రాష్ట్ర ప్రభుత్వాలు వారి ప్రత్యేక సమగ్ర మార్గదర్శకాల ప్రకారం టార్గెటెడ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్(టిపిడిఎస్) కింద ప్రాధాన్యత కలిగిన కుటుంబాలకు ఇస్తారు. ఈ కార్డు ఉన్న ప్రతి వ్యక్తికి నెలకు 5 కిలోల చొప్పున ఆహార ధాన్యాలు(బియ్యం) ఇస్తారు. టాన్స్ జెండర్లు, 40 శాతానికి పైగా వైకల్యం ఉన్న వారు, ట్రైబల్ కుటుంబాలు, సొంతిల్లు లేని కుటుంబాలు ఈ కేటగిరీలోకి వస్తాయి.

3. నాన్-ప్రియారిటీ హౌస్ హోల్డ్ (ఎన్పిహెచ్హెచ్) కార్డులు..

ప్రభుత్వం నిర్దేశించిన ప్రియారిటీ హౌస్ హోల్డ్ అర్హత ప్రమాణాలకు అనుగుణంగా లేని కుటుంబాలకు మూడో ప్రాధాన్యత గల నాన్ ప్రియారిటీ హౌస్ హోల్డ్ కార్డులను జారీ చేస్తారు. ఇది కేవలం రాష్ట్రాలకు చెందిన కార్డుగా పనిగణలోకి తీసుకుంటూ మాత్ర రాష్ట్రంలోనే ఉపయోగించుకునేలా షరతులతో కూడిన కార్డు.

### ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బియ్యం కోటాలు ఇలా ఉన్నాయి.

యాదాద్రి భువనగిరి జిల్లాలో 515 రేషన్ షాపుల పరిధిలో 2,18,962 రేషన్ కార్డుల ఉన్నాయి. ఇందులో ఎఎఫ్ఎస్ఎ కింద ఎఎవై కార్డులు 13688 కార్డులకు గాను 38455 యూనిట్లు ఉన్నాయి. ప్రతి కార్డుకు 35 కిలోల చొప్పున మూడు నెలలకు 105 కిలోలు వస్తాయి. పిహెచ్హెచ్ కార్డుల కింద 108691 కార్డులకు గాను 421253 యూనిట్లు ఉన్నాయి. వీరికి కేంద్ర ప్రభుత్వం యూనిట్ ఒక్కంటికి 5 కిలోల చొప్పున ఇవ్వగా, రాష్ట్ర ప్రభుత్వం యూనిట్ ఒక్కంటికి ఒక్క కిలోను కలిపి యూనిట్కు ఆరు కిలోలు మంజూరు చేసింది. నాన్ ఎన్ఎఫ్ఎస్ఎ కార్డుల కింద అన్నపూర్ణ కార్డులు లేవు. ఎస్పిహెచ్హెచ్ కేటగిరి కింద 96583 కార్డుల్లో 249360 యూనిట్లు కలిగి ఉన్నాయి. వీరికి యూనిట్ ఒక్కంటికి ఆరు కిలోల చొప్పున రాష్ట్ర ప్రభుత్వమే బియ్యంను అందిస్తుంది. సరాసరి జిల్లాలోని మొత్తం 2,18,962 కార్డుల దారులకు మూడు నెలల కోటా కింది సదరు రేషన్ కార్డులకు జూన్ మాసంలో మూడు నెలల కోటా కింద 13517.796 టన్నుల బియ్యం అవసరం కానుంది. ఇందులో అంత్యోదయ కార్డుల కింద 13688 కార్డులు ఉండగా వాటికి 1437.240 టన్నులు, ఎన్ఎస్సి కార్డు దారులకు 12080.556 టన్నుల బియ్యం అవసరం ఉంది.

### నల్లగొండ జిల్లాలో..

నల్లగొండ జిల్లాలో 997 రేషన్ షాపుల పరిధిలో 484210 రేషన్ కార్డుల ఉన్నాయి. ఇందులో ఎన్ఎఫ్ఎస్ఎ కింద ఎఎవై కార్డులు 30202 కార్డులకు గాను 83368 యూనిట్లు ఉన్నాయి. ప్రతి కార్డుకు 35 కిలోల చొప్పున మూడు నెలలకు 105 కిలోలు వస్తాయి. పిహెచ్హెచ్ కార్డుల కింద 281650 కార్డులకు గాను 938124 యూనిట్లు ఉన్నాయి. వీరికి కేంద్ర ప్రభుత్వం యూనిట్ ఒక్కంటికి 5 కిలోల చొప్పున ఇవ్వగా, రాష్ట్ర ప్రభుత్వం యూనిట్ ఒక్కంటికి ఒక్క కిలోను కలిపి యూనిట్కు ఆరు కిలోలు మంజూరు చేసింది. నాన్ ఎన్ఎఫ్ఎస్ఎ కార్డుల కింద అన్నపూర్ణ కార్డులు 62 కార్డులకు గాను 67 యూనిట్లు ఉన్నాయి. కార్డు ఒక్కంటికి 10 కిలోల బియ్యం వస్తాయి. ఎస్పిహెచ్హెచ్ కేటగిరి కింద 172296 కార్డుల్లో 480840 యూనిట్లు కలిగి ఉన్నాయి. వీరికి యూనిట్ ఒక్కంటికి ఆరు కిలోల చొప్పున రాష్ట్ర ప్రభుత్వమే బియ్యంను అందిస్తుంది. సరాసరి జిల్లాలోని మొత్తం 484210 కార్డుల దారులకు మూడు నెలల కోటా కింది సదరు రేషన్ కార్డులకు జూన్ మాసంలో మూడు నెలల కోటా కింద 13517.796 టన్నుల బియ్యం అవసరం కానుంది. ఇందులో అంత్యోదయ కార్డుల కింద 13688 కార్డులు ఉండగా వాటికి 1437.240 టన్నులు, ఎన్ఎస్సి కార్డు దారులకు 12080.556 టన్నుల బియ్యం అవసరం ఉంది.

### సూర్యాపేట జిల్లాలో..

సూర్యాపేట జిల్లాలో 610 రేషన్ షాపుల పరిధిలో 326055 రేషన్ కార్డుల ఉన్నాయి. ఇందులో ఎన్ఎఫ్ఎస్ఎ కింద ఎఎవై కార్డులు 19766 కార్డులకు గాను 57813 యూనిట్లు ఉన్నాయి. ప్రతి కార్డుకు 35 కిలోల చొప్పున మూడు నెలలకు 105 కిలోలు వస్తాయి. పిహెచ్హెచ్ కార్డుల కింద 124318 కార్డులకు గాను 456186 యూనిట్లు ఉన్నాయి. వీరికి కేంద్ర ప్రభుత్వం యూనిట్ ఒక్కంటికి 5 కిలోల చొప్పున ఇవ్వగా, రాష్ట్ర ప్రభుత్వం యూనిట్ ఒక్కంటికి ఒక్క కిలోను కలిపి యూనిట్కు ఆరు కిలోలు మంజూరు చేసింది. నాన్ ఎన్ఎఫ్ఎస్ఎ కార్డుల కింద అన్నపూర్ణ కార్డులు 35 కార్డులకు గాను 40 యూనిట్లు ఉన్నాయి. కార్డు ఒక్కంటికి 10 కిలోల బియ్యం వస్తాయి. ఎస్పిహెచ్హెచ్ కేటగిరి కింద 181936 కార్డుల్లో 470795 యూనిట్లు కలిగి ఉన్నాయి. వీరికి యూనిట్ ఒక్కంటికి ఆరు కిలోల చొప్పున రాష్ట్ర ప్రభుత్వమే బియ్యంను అందిస్తుంది. సరాసరి జిల్లాలోని మొత్తం 326055 కార్డుల దారులకు మూడు నెలల కోటా కింది సదరు రేషన్ కార్డులకు జూన్ మాసంలో మూడు నెలల కోటా కింద 13517.796 టన్నుల బియ్యం అవసరం కానుంది. ఇందులో అంత్యోదయ కార్డుల కింద 13688 కార్డులు ఉండగా వాటికి 1437.240 టన్నులు, ఎన్ఎస్సి కార్డు దారులకు 12080.556 టన్నుల బియ్యం అవసరం ఉంది.

# రూ. 20 లక్షలు విలువచేసే 115 మొబైల్ ఫోన్ల రికవరీ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి జిల్లాలో గత కొన్ని రోజుల నుండి వివిధ రూపాల్లో పోగొట్టుకున్న సుమారు 20 లక్షల రూపాయల విలువ గల 115 ఫోన్ల ను గుర్తించి రికవరీ చేసి జిల్లా ఎస్పీ నరసింహా చేతుల మీదుగా సంబంధిత మొబైల్ ఫోన్ల యజమానులకు (భాదితులకు) అందజేయడం జరిగింది. అధనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, సూర్యాపేట డి.ఎస్.పి ప్రసన్నకుమార్ కలిసి బాధితులకు మొబైల్స్ అందించారు. పోలీసులు ప్రజల కోసం ఉన్నారని



భావన ప్రతి ఒక్కరిలో ఉండాలి అన్నారు. జిల్లాలో వివిధ రూపాల్లో వినియోగదారులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ ను సి ఈ ఐ ఆర్ అప్లికేషన్ ద్వారా రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కృషి చేస్తున్న ఐ.టి కోర్ సిబ్బందిని, పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. పోయిన మొబైల్ ఫోన్లు మళ్లీ దొరకదనుకున్న బాధితులు జిల్లా పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంభందిత బాధితులు జిల్లా ఎస్పీ పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్పీ రవీందర్ రెడ్డి, డి.ఎస్.పి ప్రసన్న కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగబుషణ రావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, ఐటికోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్, ఐటి కోర్ , పోలీస్ స్టేషన్ సిబ్బంది మొబైల్ పోగొట్టుకున్న బాధితులు పాల్గొన్నారు.

## ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీ




భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :

ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం " సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ, ప్రతిజ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి మాట్లాడుతూ ... ప్రజలందరూ పొగాకుతో చేయబడే ఉత్పత్తులకు దూరంగా ఉండి, వాటిని ఉపయోగించకుండా ఉండి పొగాకు రహిత సమాజాన్ని నిర్మించాలని ప్రజలను కోరారు. పొగాకు ఉత్పత్తులైన సిగరెట్లు, హుక్కా, సిగార్లు, ఎలక్ట్రానిక్ సిగరెట్లు, నమిలే పొగాకు, నికోటిన్ పౌచ్‌లు, షిషా లేదా మరేదైనా పొగాకు వాటిని తీసుకోవడం పూర్తిగా మానివేయాలని కోరారు. పొగాకు ఉత్పత్తులు వాడటం వలన ప్రజలు ఎన్నో రకాల వైద్య పరమైన దుషపరిణామాలు, రోగాలను కొనితెచ్చుకుంటున్నారని, కావున ప్రజలు ముఖ్యంగా యువత పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పోతా రెడ్డి, సూపర్వైజర్లు అరుంధతి, శ్రీనివాస్, ఆరోగ్య కార్యకర్తలు లక్ష్మణ్‌బాబు, బేగ్, భవాని, వాణి, నాగమణి, లత, మరియు ఆరోగ్య కేంద్ర ఉద్యోగులు పాల్గొన్నారు.

## వేసవి సంగీత నృత్య శిక్షణ శిబిరం విజయవంతం



భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :

పట్టణ కేంద్రంలో కూచిపూడి రిథం సొసైటీ ఆధ్వర్యంలో చిన్నారులకు నిర్వహించిన వేసవి సంగీత నృత్య శిక్షణ శిభిరం విజయవంతంగా ముగిసాయి. మెరుగు మల్కయ్య జ్ఞాపకార్థం వారి కుమారుల సహకారంతో నిర్వహించిన చిన్నారుల నృత్య, సంగీత సాంస్కృతిక పోటీలలో చిన్నారులు వివిధ కళారూపాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ప్రతిభ చూపిన చిన్నారులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ ఎస్సై జగన్, మెరుగు బాలకృష్ణయాదవ్, డ్యాన్స్ మాస్టర్ నారమళ్ళ శివప్రసాద్, శ్రీసరస్వతి విద్యామందిర్ హై స్కూల్ ప్రిన్సిపల్ నామని భాస్కర్, కే.దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

## కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు..

కూసుమంచి, మే31 (ప్రభాతవార్త) :

నిషేధిత కంపెనీల విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై నాగరాజు అన్నారు. శనివారం రైతువేదికలో ఏవో రామడుగు వాణి అధ్యక్షతన విత్తన వ్యాపారుల సమావేశంలో మాట్లాడుతూ వ్యాపారులు విత్తన చట్టానికి లోబడి వ్యాపారం చేయాలని, నిషేధిత విత్తనాలు, విక్రయిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవన్నారు. బిల్లులపై తప్పకుండా రైతు సంతకం తీసుకోవాలన్నారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు బిల్లులు, విత్తనాల కాళీ ప్యాకెట్లు పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలన్నారు. గ్రామాలలో ఎక్కడైనా బీటీ 3, హెచ్ టీ పత్తి విత్తనాలు సరఫరా చేస్తున్నట్లుగాని, విక్రయిస్తున్నట్లుగానీ సమాచారం అందితే వెంటనే వ్యవసాయశాఖ, పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. అనంతరం ఏవో వాణి మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేసి అధికారులకు వ్యాపారులు సహకరించాలని కోరారు.

## భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

అనంతగిరి మే 31 ప్రభాత వార్త:

భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా జూన్ 3 నుంచి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ హిమబిందు ఒక ప్రకటనలో తెలిపారు.మండలాలలోని గ్రామాల వారిగా ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు వివరించారు.ఆయా గ్రామ ప్రజలు ఏవైన భూ సమస్యలు ఉన్నట్లయితే రెవెన్యూ సదుస్సులలో రెవెన్యూ అధికారులకు అర్జీలను అందించాలని,ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించి,సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ పేర్కొన్నారు.రెవెన్యూ సదస్సుల వివరాలు ఈ దిగువ తెలిపిన విధంగా ఉన్నవి.ఈ నెల జూన్ 3తారీఖు లక్కవరం,4వ తారీఖు పాలవరం,పాలవరం తండా,రంగయ్య గూడెం,5వ తారీఖు యసంతాపురం/తెల్లబండ తండ,6వ తారీఖు చనుపల్లి,9వ తారీఖు గొండ్రియాల/కొత్తగూడెం,10వ తారీఖు త్రిపురవరం,11వ తారీఖు వాయిల సింగారం,12వ ఖానాపురం,అజ్మీర తండా,13వ తారీఖు అనంతగిరి, వెంకట్రామాపురం,కొత్త గోల్ తండా, పాత గోల్ తండా, అమీనాబాద్ కిస్టాపురం మొగలాయి కోట బొజ్జ గూడెం,శాంతినగర్ తండా,16 తారీఖు తిరు అన్నారం (శాంతినగర్) గ్రామాల్లో గ్రామ సభ సమావేశాలు జరుగుతాయి.

## జీళ్ళచెరువు ఆలయానికి పోటెత్తిన భక్తులు



కూసుమంచి, మే31 (ప్రభాతవార్త) :

తెలంగాణ రాష్ట్రంలోనే చిన్న తిరుపతిగా పేరుగాంచిన ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం జీళ్ళచెరువులోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. పాఠశాలలకు సెలవు ఉండటంతో పాటు వ్యవసాయ పనులు పూర్తిగా అయిపోయిన నేపథ్యంలో



మూడు జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో దేవాలయంకు వచ్చారు. శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శనం చేసుకున్నారు. తమ మొక్కులు తీర్చుకున్నారు. భారీ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో పాటు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి రావడంతో దేవాలయం ప్రాంగణం మొత్తం భక్తజనంతో నిండిపోయింది. ఆలయ ఆవరణం కిటకిటలాడింది. ఎండాకాలం కావడంతో దేవదాయ శాఖ, పాలక మండలి ఆధ్వర్యంలో భక్తులకు సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశారు. తాగునీటి సౌకర్యంతో పాటు ప్రసాదాలను ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

# నేరాలు-దారుణాలు

## బీసీ డిక్లరేషన్ అమలు మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం



హుజూర్ నగర్ టౌన్, మే 31, ప్రభాత వార్త :

తెలంగాణ శాసనసభ ఎన్నికల ప్రచార సందర్భంగా కామారెడ్డి ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీల అమలు లేకుండా పోయిందని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. శనివారం హుజూర్ నగర్ లోని బీసీ కార్యాలయంలో బీసీ హక్కు ల సాధన సమితి జిల్లా కమిటీ సభ్యు లు సోమగాని కృష్ణ, జడ వెంకన్న జక్కుల శ్రీను తో కలిసి మాట్లాడుతూ స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని ప్రకటించాలని కులగణన చేసిన రాజ్యాంగంలో షెడ్యూల్ తొమ్మిదిలో చేర్పించటంలో వైఫల్యం చెందారని అన్నారు. బీసీ విద్యార్థుల ఫీజు బకాయిలు 4000 కోట్లు వెంటనే చెల్లించాలన్నారు. చేతి వృత్తుల వారికి ఉపాధి కల్పిస్తామనే హామీలు తుంగలో తొక్కారన్నారు. బీసీ సబ్ ప్లాన్ కు తగిన నిధులు మంజూరు చేయడంతో పాటు చట్ట బద్ధత హోదా కల్పించాలన్నారు. అన్ని బీసీ కులాల సమగ్ర అభివృద్ధికై కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని బీసీ యువతకు చిరు వ్యాపారాల నిర్వహ ణ, ఉన్నత విద్య కోసం 10 లక్షల రూపాయల హామీ అమలు కాలేదన్నా రు. బీసీల అభివృద్ధికై ఏడాదికి 20 వేల కోట్లు బడ్జెట్లో కేటాయిస్తామన్న హామీ హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం



మఠంపల్లి. మే 31 ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి ్మ చెంచులక్ష్మి ్మ సమేత శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ ్మనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

చౌటుప్పల్, మే 31 ప్రభాతవార్త



అనారోగ్య సమ్యలతో జీవితంపై విరక్తి చెందిన ఓ వ్యక్తి ఇంట్లో దూలానికి తాడుతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం రాత్రి చౌటుప్పల్‌లోని గణేష్‌నగర్‌లో చోటు చేసుకుంది. మృతుని కుమారుడు గుర్జి శివకుమార్ పోలీసులకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గుర్జి మైసయ్య(60) అనార్యోంతో బాదపడుతుండేవాడన్నారు. ఉస్మానియా ఆస్పత్రిలో వైద్యం చేయించామన్నారు. వృద్ధాప్యంలో ఆరోగ్య సమస్యలతో బాదపడుతూ జీవితంపై విరక్తి చెంది ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నారు.

# సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

**అనంతగిరి మే 31 (ప్రభాత వార్త) :** అభివృద్ధి పనులు పూర్తి చేసి పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్పంచులు శనివారం ఎంపీడీఓ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ లు మాట్లాడుతూ మండలంలోని 19 గ్రామ పంచాయితీల్లో తాము పదవీకాలంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనుల బిల్లులు ఇప్పటికీ విడుదల చేయలేదని వాపోతున్నారు. గ్రామాభివృద్ధి పనులు, అధికారులు ఆదేశించిన పనులు, పంచాయితీ తీర్మాన పనులు, మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా చేపట్టిన పనులు మరియు మనఊరుమనబడి ద్వారా చేయ్యాల్సిన అన్ని పనులను అప్పులు



చేసి మరీ పూర్తి చేశామని అన్నారు. అయితే ఇప్పటివరకూ చేసిన పనుల బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సుమారు కోట్ల రూపాయల వరకు రావాల్సిన బిల్లులు సకాలంలో రాకపోవడంతో తమ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ప్రభుత్వం చొరవ చూపి పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తమ పదవీకాలం పూర్తయి రెండు ఏండ్లు గడుస్తున్నా నాటి గౌరవ వేతనం కూడా అందలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి సర్పంచ్ వెంకటేశ్వర్రావు, శాంతినగర్ సర్పంచ్ కృష్ణారెడ్డి, గొండ్రియాల సర్పంచ్ నెల్లూరు లీలావతి, కొత్తగూడెం సర్పంచ్ వాడకుప్పల శేషమ్మ, కిష్టాపురం సర్పంచ్ లిక్కిమల్ల జానమ్మ, పాలారం తండా సర్పంచ్ లలిత శ్రీను బాబు, వాయిల సింగారం సర్పంచ్ రజిత, వెంకన్న, గోల్లాండ సర్పంచ్ అజ్మీరా బుజ్జి శ్రీను, వెంకట్రామాపురం సర్పంచ్ కొత్తపల్లి రాణి జాన్ పాల్గొన్నారు.

# పొగాకు వాడకం ప్రాణాంతకం

**నడిగూడెం, మే 31, (ప్రభాతవార్త):** ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నడిగూడెం మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీలకు పొగాకు వాడకం, దాని దుష్ప్రభావాలు గురించి డాక్టర్ హరినాథ్ శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు వాడకం అనేక రకాలుగా జరుగుతుంది, సిగరెట్, బీడీ, చుట్ట, హుక్కా లాంటి పీల్చేవాటి తో పాటు, జరదా, ఖైనీ లాంటి నోటితో నమిలేవి, నష్యం లాంటి ముక్కు తో పీల్చేవి చాలా రకాలుగా వాడకం జరుగుతుంది అన్నారు. పొగాకు వాడకం గురించి పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ చాలా ముఖ్యమని తెలిపారు. పొగాకు అనేక హానికరమైన రసాయనాలను కలిగి ఉంటుంది, ఇవన్నీ ఆరోగ్యానికి ముప్పు కలిగిస్తాయి. దీనిలో బెంజీన్, ఆర్సెనిక్, ఫార్మాల్డిహైడ్ వంటి పురుగు కారకాలు ఉన్నాయి, ఇవి క్యాన్సర్‌కు కారణమవుతాయి. సీసం, నికెల్, క్రోమియం వంటి విషపూరిత లోహాలు ఆరోగ్య సమస్యలను పెంచుతాయి, అలాగే పోలోనియం210, లీడ్ 210 వంటి కిరణ ఉత్పత్తులు ఊపిరితిత్తుల



గాయానికి దారితీస్తాయి అన్నారు. తంబాకు పొగలో కార్బన్ మోనాక్సైడ్, హైడ్రజన్ సైనైడ్, అమ్మోనియా వంటి విషపూరిత రసాయనాలు ఉంటాయి, ఇవి శరీరంలో ఆక్సిజన్ ప్రసరణను ప్రభావితం చేసి దెబ్బతీస్తాయి. 7,000కి పైగా రసాయనాలు పొగాకు పొగలో ఉంటాయి, వీటిలో 250 హానికరమైనవి కాగా, 69 క్యాన్సర్‌కు కారణమయ్యే రసాయనాలుగా గుర్తించబడ్డాయి. ఇవన్నీ గుండెజబ్బులు, ఊపిరితిత్తుల వ్యాధులు, క్యాన్సర్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలను కలిగిస్తాయి అన్నారు. పొగాకు వాడటం వలన తీవ్రమైన ఆరోగ్య, ఆర్థిక మరియు సామాజిక పరిణామాలను కలిగిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది మరణాలకు ఇది కారణం, ముఖ్యంగా ఫెఫరాల క్యాన్సర్, గుండెజబ్బులు, సి ఓ పి డి (క్రానిక్ ఆబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్) వంటి రోగాలు ప్రధాన మరణ కారకాలు. తంబాకు స్ట్రోక్, డయాబెటీస్, మరియు రోగనిరోధక వ్యవస్థ బలహీనతకు కూడా దారితీస్తుంది. అలాగే రెండవస్థ పొగ (సెకండ్ హ్యాండ్ స్మోక్) మహా ప్రమాదకరంగా ఉండి, ధూమపానం చేయని వ్యక్తులకు కూడా గుండెజబ్బులు, ఊపిరితిత్తుల క్యాన్సర్ ముప్పును పెంచుతుంది. ఆరోగ్యపరమైన ప్రభావాలతో పాటు, పొగాకు వినియోగం ఆర్థిక నష్టాలకు కూడా కారణమవుతుంది. వైద్య ఖర్చులు మరియు ఉత్పాదకత తగ్గుదల వల్ల ప్రభుత్వాలు వ్యక్తులు బిలియన్ల రూపాయలు ఖర్చు చేస్తారు. అంతేకాకుండా, పొగాకు వ్యవసాయం ఉత్పత్తి పర్యావరణ నాశనానికి దారితీస్తుంది, దీని వల్ల అడవి తరిగిపోవడం నేల నాశనం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం పల్లె దవాఖాన డాక్టర్ హరినాథ్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, సుజాత, రాధ, ఆశాలు శ్రీలక్ష్మి, సైదమ్మ, లక్ష్మి, సునీత మరియు ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# అందరిపై శ్రీరాముడి ఆశీస్సులు ఉండాలి

**అనంతగిరి మే 31 (ప్రభాత వార్త) :** మండలంలోని బొజ్జ గూడెం తండా గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారాముల ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా జరిగింది. గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన సీతారాముల ఆలయ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరాముడి కృపతో ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని రాములవారిని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆయనతోపాటు



మండల పార్టీ అధ్యక్షుడు నల్ల గోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్ నాయక్, నాయకులు ఏడుకొండలు, కోటేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

**మునగాల మే 31 (ప్రభాతవార్త)** భూభారతి రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ రామకృష్ణారెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జూన్ 3 నుండి 17 వరకు మండల వ్యాప్తంగా భూ సమస్యలపై రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 3 న కొక్కిరేణి తిమ్మారెడ్డి గూడెం 4 న గణపవరం 5 న ఆకుపాముల రెవిన్యూ పరిధిలోని ముకుందాపురం , కోదండరాంపురం నరసింహాపురం, కిష్టాపురం, 6 న బరకత్ గూడెం పరిధిలోని కృష్ణ నగర్ 9 న కలకోవ 10 న రేపాల పరిధిలోని విజయరాఘవపురం, సీతానగరం జగన్నాథపురం, నరసింహుల గూడెం, 11న తాడువాయి పరిధిలోని వెంకటరాంపురం 12 న ఎస్ఎంపేట (సయ్యద్ ముజేరుపేట) వెంకట్రాంపురం మొద్దుల చెరువు 13న మాధవరం ఇందిరానగర్ 16 న నేలమర్రి పరిధిలోని ఈదుల వాగు తండా, మరుసకుంట తండా 17న మునగాల నారాయణగూడెం ఆయా గ్రామాల్లో జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించనున్నట్లు తాసిల్దార్ తెలిపారు. భూ సమస్యలు ఉన్న ప్రతి ఒక రైతు హాజరై దరఖాస్తుల అందించడంతోపాటు సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు.

## త్రిపురవరంలో విద్యుత్ అంతరాయం

**అనంతగిరి మే 31 (ప్రభాత వార్త) :** మండల పరిధిలోని త్రిపురవరం గ్రామంలో నేడు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని మండల విద్యుత్ అధికారి సీతారాం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. చనుపల్లి సబ్ స్టేషన్ పరిధిలో గల లెవెన్ కె.వి త్రిపురవరం ఫీడర్ మీద చెట్టుకొమ్మలు తొలగించనున్నట్లు ఈ క్రమంలో ఆదివారం ఉదయం ఏడు గంటల నుండి 11 గంటల వరకు గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని అన్నారు. స్థానిక వ్యాపారస్తులు, రైతులు, గ్రామస్తులు విద్యుత్ అధికారులకు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.




## సీసీ కెమెరాల ధ్వంసం

**నడిగూడెం, మే 31, (ప్రభాతవార్త):** నడిగూడెం కేజీబీవీఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ఇంటర్ బోర్డు ఏర్పాటు చేసిన మూడు సీసీ కెమెరాలను ధ్వంసం చేసినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డి.విజయ నాయక్ తెలిపారు. ఇటీవల ఇంటర్ వార్షిక పరీక్షల పర్యవేక్షణ కోసం ఇంటర్ బోర్డు కళాశాల ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసింది. అట్టి కెమెరాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి పక్కనపడేసారన్నారు. దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. పోలీసులు విచారణ చేస్తున్నారు.



## పాఠశాలలకు ఏకరూప దుస్తులు పంపిణీ



**అనంతగిరి మే 30 (ప్రభాత వార్త):** మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అవసరమైన ఏకరూప దుస్తులను మహిళా సంఘాలు తయారుచేసి ఎమ్మార్సీ భవనంలో మహిళా సంఘాల ప్రతినిధులు ఎంపీడీవో, ఏపీఎం లక్ష్మి కలిసి ఎంఈవో తల్లాడ శ్రీనివాసరావుకు శనివారం అందజేశారు. మండల కేంద్రంలోని 32 పాఠశాల్లో చదువుతున్న 1350 విద్యార్థులకు అవసరమైన ఏకరూప దుస్తులను పంపిణీ చేశామన్నారు. ఈ సందర్భంగా ఎంయి తల్లాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు ఉచిత పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేయడం జరుగుతుందని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లల్ని చదివించాలని కోరారు.

## రైతు భరోసా అందజేయాలి

**నడిగూడెం, మే 31, (ప్రభాతవార్త):** వానాకాలం సీజన్ ప్రారంభం అవుతున్నందున రైతు భరోసా పథకం కింద పైకాన్ని ఖాతాల్లో జమ చేయాలని రైతులు కోరుతున్నారు. ఇప్పటికే దుక్కులు దున్నుతూ వ్యవసాయ పనులు ప్రారంభించారు. జీలుగ విత్తనాలు కూడా చల్లుతున్నారు. సకాలంలో నారుమల్లు పోసి నాట్లు వేసే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని రైతులు వానాకాలం వ్యవసాయ పనులను ప్రారంభిస్తున్నారు. జూన్ మాసంలో రైతు భరోసా పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేస్తే బాగుంటుందని పలువురు రైతు సంఘం నాయకులు అంటున్నారు. పెట్టుబడికి ఉపయోగపడుతుంది. సాగర్ ఎడమ కాలువ కింద, వ్యవసాయ బోర్లు, బావుల కింద వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభమయ్యాయి. వెంటనే ప్రభుత్వము రైతు భరోసా పెట్టుబడి సాయాన్ని ఖాతాల్లో జమ చేయాలని రైతులకు కోరుతున్నారు.

## ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

**చిలుకూరు మే 31 (ప్రభాతవార్త)**



మండల కేంద్రంలోని జేజే నగర్ కాలనీ పాఠశాల ఆవరణలో తహసిల్దార్ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పౌర హక్కుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఎస్ఐ వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ రాయితీలు పొందాలన్నారు తమ తమ హక్కులకు ఎవరైనా భంగం కలిగిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్వేత పంచాయితీ సెక్రెటరీ షరీఫ్ మురళి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*భువనగిరి రూరల్ మే 31 ప్రభాతవార్త :*

పొగాకు నిరోధక దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, ఆధ్వర్యములో భువనగిరి కోర్టు ఆవరణలో ప్రపంచ పొగాకు నివారణపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యాక్రమానికి ముఖ్యఅతిథిగా అదనపు జిల్లా న్యాయమూర్తి, ఇంచార్జి అధ్యక్షులు ముక్తిదా హాజరై మాట్లాడుతూ ముఖ్యంగా యువత పొగత్రాగుడుకు బానిసలు కాకూడదని, సరదాగా అలవాటై ఒక వ్యసనం లాగ మారి ప్రాణాన్ని, జీవితాన్ని ఛిద్రం చేస్తుందని తెలియజేశారు. బహిర్గత ధూమపానం నిషేధింపబడిందని, దీనిని అతిక్రమిస్తే రాజ్యాంగం ప్రకారం స్వేచ్ఛా హక్కును కాలరాయటమే అవుతుందని, పొగాకుకు దూరంగా ఉండి భవిష్యత్తును క్రమశిక్షణతో తీర్చిదిద్దుకోవాలని అన్నారు. అనంతరం సీనియర్ సివిల్ జడ్జ్, ఇంచార్జి కార్యదర్శి ఎన్. శ్యామసుందర్, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ్ జి. స్వాతి, భువనగిరి జిల్లా మానసిక ఆరోగ్య కార్యాక్రమ అధికారి డా. ప్రీతి స్వరూప్ లు మాట్లాడుతూ పొగ తాగడం వలన అనారోగ్యం పాలై తద్వారా ఆర్థిక ఇబ్బందులతో జీవితమే నష్టపోవాల్సి వస్తుందని తెలిపారు. తమకే కాకుండా పక్కన ఉన్న వాళ్ళకు కూడా నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా కాలేజీ విద్యార్థులు గ్రామీణ పట్టణ యువతకు కౌన్సిలింగ్ నిర్వహించి పొగాకును మాన్పించడంలో కుటుంబ



పెద్దలు కృషి చేయాలని అన్నారు. జిల్లా ఆరోగ్య, వైద్య శాఖ ద్వారా జిల్లాలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వి.వి.గౌడ్, జనరల్ సెక్రటరీ బొల్లేపల్లి కుమార్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి. శంకర్ లు మాట్లాడుతూ పొగ త్రాగుట స్వతహాగా మానుకొని సంబంధిత చట్టాలను ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు పొగాకు నిర్మూలనకై అవగాహన ప్రచార గోడ పత్రికను ఆవిష్కరించి, పారా లీగల్ వాలంటీర్లకు తగిన ప్రచారం కోసం అందచేశారు. కార్యాక్రమములో భువనగిరి కోర్ట్ సిబ్బంది, పోలీస్ కానిస్టేబుల్స్ , కక్షి దారులు పాల్గొన్నారు.

## పొగాకు వాడటంతో క్యాన్సర్ వస్తుంది

*రామన్నపేట, మే31 ప్రభాతవార్త*

పొగాకు, గుట్కా, హుక్కా ,సిగరెట్ వంటి నికోటి పదార్థాలు సేవిస్తే క్యాన్సర్ వస్తుందని మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి జి. సబిత తెలిపారు. పట్టణ గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం పొగాకు వ్యతిరేక దినోత్సవ సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బహిరంగ ప్రదేశాలలో పొగ తాగడం వలన ఇతరుల ప్రాణాలకు హాని కలిగిస్తుందని, ఈ భూమి మీద ఉన్న అన్ని జీవరాశుల్లో మానవుడు అత్యంత తెలివైన జీవి అని కాబట్టి విజ్ఞత, విచక్షణ, సంస్కారంతో ఆలోచించి పొగాకు వాడటాన్ని నియంత్రించాలని సూచించారు. అనంతరం ఇలాంటి మత్తు పదార్థాల జోలికి



వెళ్లకుండా సదస్సుకు హాజరైన వారందరి చే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ఆసుపత్రి మత్తు వైద్యులు డాక్టర్ దేవేందర్, బార్ కౌన్సిల్ అధ్యక్షుడు మజీద్ ,అడ్వకేట్లు పోలీస్ సిబ్బంది రామన్నపేట ప్యారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే పౌర హక్కుల దినోత్సవం

*భువనగిరి రూరల్ మే 31 ప్రభాతవార్త*

:గ్రామంలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారం కోసమే పౌర హక్కుల దినోత్సవం జరుపుకుంటున్నామని కేసారం గ్రామ స్పెషల్ ఆఫీసర్ ప్రసాద్, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్ లు అన్నారు. శనివారం భువనగిరి మండలంలోని కేసారం గ్రామంలో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవానికి హాజరై గ్రామ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కేసారం గ్రామంలో బతుకమ్మ పండుగ సమయంలో దళితులపై వివక్ష కొనసాగుతోందని, దళితుల ఇండ్ల పై వెళుతున్న 11 కే వి విద్యుత్ వైర్లను తొలగించాలని, గ్రామంలో కుక్కల బెడద అధికంగా ఉందని , వ్యవసాయానికి అదనపు ట్రాన్స్ ఫారం కావాలని గ్రామస్తులు పౌర హక్కుల దినోత్సవం లో పిర్యాదు చేశారు. గ్రామంలోని సమస్యల పరిష్కారానికి కృషి తెస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో



భువనగిరి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బలరామ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రమాదేవి, సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి రమేష్, హెచ్ డబ్ల్యూ ఓ ఆనంద్, మాజీ వార్డు సభ్యులు కాశపాక జ్యోతి, కాశపాక మహేష్, వెంకటేశం, ఎం ఎన్ ఎం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రసాద విక్రయ, తయారీ శాలలో మొదలైన విచారణ

*. భువనగిరి, మే 31 ప్రభాతవా*

ఇటీవల యాదగిరిగుట్ట శ్రీ లక్షీ ృనరసింహస్వామి వారి క్షేత్రంలో చింతపండు చోరీ ఘటనపై సమగ్ర విచారణ లో భాగంగా శనివారం ఫైవ్ మెన్ కమిటీ రంగంలోకి దిగింది. ఆలయ ఈవో ఆదేశాలతో ఐదుగురు సభ్యుల బృందం ప్రసాద విక్రయ తయారీ కేంద్రంలో సుమారు మూడు గంటలకు పైగా మొదటిరోజు విచారణ చేపట్టారు. అందులో భాగంగా డీఈవో దోర్భల భాస్కర శర్మ ఐదుగురు సభ్యుల బృందం గోదాములోని రికార్డులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. పంపిణీ జరిగిన వివిధ రకాల ముడి సరుకులు, వాడిన సరుకులు, ప్రస్తుతం ఉన్న నిల్వ వివరాలను పరిశీలించి, లెక్కించారు. షో కాజు నోటీసులు అందుకున్న వారిని, వంటస్వాములు ఇతర ఉద్యోగులను ప్రశ్నించి పలు వివరాలు సేకరించారు. మరో మూడు రోజులపాటు ఐదుగురు సభ్యుల కమిటీ బృందం ప్రసాద తయారీ గోదాము లో విచారణ జరగనున్నట్లు చెప్పారు. విచారణ పూర్తి అయిన అనంతరం నివేదికను ఈవో కు అందజేయనున్నట్లు, ఈవో ఆదేశాలతో తదుపరిచర్యలు ఉంటాయని డీఈవో ధోర్భల భాస్కరశర్మ బృందం చెప్పారు.

## అవసరం మేరకు ఎరువులను వాడాలి

*హాలియా, ప్రభాతవార్త, మే 31:*



నేలను పరీక్ష చేయించుకుని దానికి అనుగుణంగానే అవసరం మేరకు ఎరువులు వాడాలని అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీ రమ్య, స్వాతి లు తెలిపారు. ఆదివారం అనుముల మండలం చల్మారెడ్డి గూడెం గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన కార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ పాలిటెక్నిక్ కంప సాగర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ బృందం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తక్కువ యూరియా వాడి సాగు ఖర్చును తగ్గించాలని, అవసరం మేరకు రసాయలను వినియోగం ద్వారా నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడవచ్చని రసీదులను భద్రపరిచి కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందవచ్చని అవగాహన కల్పించారు. నాణ్యమైన విత్తనాలను వాడాలని ఆరుతడి పంటలు వేసుకోవాలని వేప గింజల కాషాయం తయారీ వాడకం గురించి వివరించారు., మండల వ్యవసాయ అధికారి సరిత, మండల వ్యవసాయ విస్తరణ అధికారి విజయ్, మాజీ ఎంపిటిసి రాంబాబు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## జూన్ 3 నుంచి రెవిన్యూ సదస్సులు

*అడ్డగూడూరు, మే 31 ప్రభాత వార్త:*

జూన్ 3 నుంచి 17 వరకు మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహశీల్దార్ శేషగిరిరావు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఈ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తహశీల్దార్, నాయబ్ తహశీల్దార్ ఆధ్వర్యంలో జరిగే సదస్సుల్లో రైతుల సమస్యలు, దరఖాస్తులను స్వయంగా స్వీకరించనున్నట్లు చెప్పారు. అడ్డగూడూరు మండలంలో 11 రెవిన్యూ గ్రామాలు ఉండగా జూన్ 3న చిన్నపడిశాల, ధర్మారం 4 , జానకీపురం 5 , చౌళ్ళరామారం 6, డి.రేపాక 9, చిర్రగూడూరు 10, వెల్దేవి 11, కోటమర్తి 12, కంచనపెల్లి 13, గట్టుసింగారం 16, అడ్డగూడూరు 17 తేదీల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహిస్తున్నట్లు ఆయా గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జూన్ 2 ప్రజావాణి కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి రూరల్ మే 31 ప్రభాతవార్త*



:తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం నేపథ్యంలో జూన్ 2 వ తేదీన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరగదని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని కోరారు.

## కాంగ్రెస్ నాయకుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి

*నిడమనూరు ప్రభాతవార్త మే31*



నిడమనూరు మండలోని రాజన్న గూడెం గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో ఛైర్మన్ మజ్జిగపు దయాకర్ రెడ్డి తండ్రి కృష్ణారెడ్డి మృతి చెందాడు. శనివారం నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి కుటుంబ సభ్యులను ఇంటికి వెళ్లి పరామర్శించారు ఈ కార్యక్రమంలో యువ నాయకులు వల్లబ్ రెడ్డి మార్కెట్ ఛైర్మన్ అంకతిసత్యం ఎదుళ్ల నరసింహారెడ్డి, ముంగి శివమారయ్య, విజయ్ కుమార్ గౌడ్ కొండ శ్రీనివాస్ మాజీ ఎంపిటిసి లక్షీ ృ వెంకట్ రెడ్డి , పోలే రవి, పున్నం సత్యనారాయణ బత్తుల అశోక్, దేవి రెడ్డి నాగిరెడ్డి, ఎదుళ్ల శ్రీనివాస్ రెడ్డి, మజ్జిగపు సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పర్మిషన్ లేని చోట నుండి ఇసుక అక్రమ రవాణా అరికట్టాలని వినతి.

*నాగారం మే 31 ప్రభాత వార్త*

నాగారం మండల పరిధిలోని పేరబోయిన గూడెం బిక్కేరు వాగు నుండి సాండ్ పర్మిషన్ ఉన్న చోటు కాకుండా మరో చోటు నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక రవాణా ను అరికట్టాలని శనివారం తహసిల్దార్ హరి కిషోర్ శర్మ కు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. సాండ్ పాలసీ అనుమతి ఉన్నచోటు ను శాండ్రీచ్ ఆఫీసర్ గుర్తించి ఇసుకను తరలించారు కానీ అక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ ఆర్ ఓ మామూళ్ల మత్తులో మునుగుతో అక్రమ ఇసుక రవాణాకు సహకరిస్తున్నారని వారు ఆరోపించారు. జిల్లా అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని కోరారు. లక్ష్మయ్య రమేష్నాగరాజు గ్రామస్తులు ఉన్నారు.

## పోలీసుల వీధుల కు ఆటంకం కలిగించి నా ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు

*మునగాల మే 31 ప్రభాతవార్త*

ప్తోలీస్ విధులకు ఆటంకం కలిగించిన ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల గత మూడు నెలల కింద నారాయణగూడ గ్రామానికి చెందిన మామిడి ఎల్లయ్య మునగాల గ్రామానికి చెందిన చలమల త్రివేణి తో ప్రేమ వివాహం చేసుకొని అట్టి సమయంలో త్రివేణి తమ్ముని స్నేహితుడైన పిట్టల గోపి మామిడి ఎల్లయ్య ఫ్యామిలీతో పంచాయతీ పెట్టుకోవడం జరిగిందన్నారు.అట్టి పంచాయతీని మనసులో పెట్టుకొని శనివారం సాయంత్రం మామిడి ఎల్లయ్య అతని స్నేహితులైనటువంటి ఎలుగూరి గోపి, బండారు గోపాలకృష్ణ, మిట్ట గడుపుల నవీన్, ఎలుగురి గోపి ,సిగ. వీరబాబు అందరూ కలిసి అక్రమంగా పిట్టల గోపి ఇంటిలోకి అక్రమంగా ప్రవేశించి గోపి తల్లి సీతారామమును బూతులు తిట్టి చేతులతో కొట్టి చంపుతాను బెదిరించగా అట్టి గొడవ పై వారు పోలీసు కు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న డ్యూటీలో ఉన్నటువంటి కానిస్టేబుల్స్ శ్రీనివాసరావు శ్రీకాంత్ బాలకృష్ణ అట్టి గొడవ దగ్గరికి వెళ్లగా పై వారందరూ త్రాగిన మైకంలో కానిస్టేబుల్ పై తిరగబడి కొట్టి వారి డ్యూటీకి ఆటంక పరచడం జరిగిందన్నారు . ఘర్షణ విషయమై కానిస్టేబుల్ శ్రీనివాసరావు దరఖాస్తు ఇవ్వగా పై ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాలకు చర్యలు



*నెక్కొండ, మే 31, ప్రభాతవార్త*

అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాలకు చర్యలు చేపట్టాలని విద్యుత్‌శాఖ డిఈ పి.తిరుపతి తెలిపారు.నర్సంపేట డివిజన్ పరిధిలో గల మిషన్‌భగీరథ(వాటర్‌గ్రిడ్) మరియు ఆసుపత్రులకు నిరంతరముగా విద్యుత్ సరఫరా చేయుటకు అదనపు లైన్‌లు మరియు లైన్‌ల మరమ్మత్తులు చేపట్టినామని,ప్రత్యామ్నాయ ఫీడర్ల ద్వారా వెంటనే సరఫరా పునరుద్దరించే విధముగా పనులు పూర్తి చేస్తామని నర్సంపేట డివిజనల్ ఇంజనీర్ పి.తిరుపతి తెలిపారు.

## కాంగ్రెస్‌తోనే పేదల ఇంటి కల సహకారం అవుతుంది



*నెక్కొండ, మే 31, ప్రభాతవార్త*

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇల్లు లేని పేద ప్రజలకు సొంతింటి కల సహకారం అవుతుందని పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి మరియు నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి అన్నారు.శనివారం దీక్షకుంట గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందించారు.అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలు ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు.పేద ప్రజల సంక్షేమము ధ్యేయంగా పనిచేసిన ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఆవుల శ్రీనివాస్, లావుడియా తిరుమల్, ఈదునూని సాయికృష్ణ, నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్, బోడ శ్రీకాంత్, దీక్షకుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మెర్గు కుమారస్వామి, నాయకులు పులి నవీన్, చీర కిరణ్, రావులపల్లి రాజ్‌కుమార్, ధోనికెన సూరయ్య, గంధం రాంబాబు, బుడిగ రాజు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న తహశీల్దార్ ప్రసాద్‌కు ఘన సన్మానం



*కట్టంగూర్, మే 31, ప్రభాతవార్త*

కట్టంగూర్ మండల తహశీల్దారుగా పనిచేస్తూ రాష్ట్ర సచివాలయానికి బదిలీ గావించిన మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాదును శనివారం మండల రెవెన్యూ సిబ్బంది, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ప్రసాద్ సేవలను కొనియాడారు. అనంతరం మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్ మాట్లాడుతూ ఈ మండలంలో పనిచేయడం తనకు ఎంతో సంతృప్తి నిచ్చింది అన్నారు. ఈ సందర్భంగా ప్రసాదును రెవెన్యూ సిబ్బంది శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నూతన మండల తహశీల్దార్ లక్కరాజు వెంకటేశ్వరరావు, మండల డిప్యూటీ తహశీల్దార్ ఫ్రాంక్లిన్ ఆల్బర్ట్, మాజీ డిప్యూటీ తహశీల్దార్ జె.సుకన్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిరిగిరి కుమార్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ప్రియదర్శిని, జూనియర్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి త్రి, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల నూతన తహశీల్దార్ గా లక్కరాజు వెంకటేశ్వరరావు



*కట్టంగూర్, మే 31, ప్రభాతవార్త*

కట్టంగూర్ మండల నూతన తహశీల్దారుగా లక్కరాజు వెంకటేశ్వరరావు శనివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. కాగా ఇక్కడ తహశీల్దార్ గా



విధులు నిర్వహిస్తున్న గుగులోతు ప్రసాద్ సెక్రటేరియట్ కి బదిలీ కావడంతో నార్కట్ పల్లి మండల తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న ల క ్క ర ా జు వెంకటేశ్వరరావుకు కట్టంగూరు మండల తహశీల్దారుగా పూర్తి అదనపు బాధ్యతలు కేటాయిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడంతో శనివారం ఆయన గుగులోతు ప్రసాద్ నుంచి పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు రెవెన్యూ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బదిలీపై వెళ్తున్న మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్, నాయబ్ తహసిల్దార్ ఫ్రాంక్లిన్ ఆల్బర్ట్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిరిగిరి కుమార్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ప్రియదర్శిని, జూనియర్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి త్రి, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బలరామ్



*కట్టంగూర్, మే 31, ప్రభాతవార్త*

మ్తండలంలోని దుగినెవెల్లి గ్రామానికి చెందిన గుండోజి కృష్ణయ్య కుమారుని వివాహానికి కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో పిట్టంపల్లి మాజీ సర్పంచ్ పనస సైదులు, మాజీ వార్డ్ మెంబర్ కత్తుల కిరణ్, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## నేడు మర్రిగూడ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం ప్రారంభం




*మర్రిగూడ,31మే.ప్రభాతవార్త:*

మర్రిగూడ మండలకేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయ నూతన భవనాన్ని నేడు ప్రారంభిస్తున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జన్మదినం సందర్భం ఈ కార్యక్రమాన్ని ఇక్కడ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అంతేకాకుండా ఎమ్మెల్యే జన్మదినోత్సవం సందర్భంగా రక్తదాన శిభిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కావున కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులు మండల,నియోజకవర్గ స్థాయిలో భారీఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని రాందాస్ శ్రీనివాస్ ప్రకటనద్వారా కోరారు.

## ఆదర్శంగా నిలుస్తున్న డిండి యువత చేయూత



*డిండి, మే 31, ప్రభాతవార్త*

డిండి యువత చేయూత అనే నినాదం తో డిండి గ్రామంలో ఎవరు మరణించిన కుల మత బేధం లేకుండా ప్రతి ఒక్కరికి ఎదో ఒక విధంగా సహకరించాలన్న దృఢ సంకల్పం తో ఈ 19 మంది సభ్యులతో గ్రూప్ ఏర్పడి చేపడుతున్న కార్యక్రమాలు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నా యి. అందులో భాగంగా బుషిపాక బాలయ్య మరణించటంతో ఆయన కుటుంబానికి రూ.పదివేల ఆర్థిక సహాయాన్ని గ్రూప్ సభ్యులు అందజేశారు. గ్రూప్ సభ్యులు చేపడుతున్న సేవా కార్యక్రమాలను పలువురు అభినందిస్తున్నారు. ఈ కార్యక్ర మంలో పున్న దినేష్, బాదమోని శ్రీనివాస్ గౌడ్, ఏ.టి.కృష్ణ, జబ్బు శ్రీశైలం, పున్న లక్ష్మణ్, అబ్దుల్ ఖయ్యూమ్, కొంపల్లి వేణుగోపాల్, కొత్ర మధు,దుబ్బ రవి, గౌస్ మహమ్మద్ మెడికల్, కటికర్ల లింగమయ్య, మునగపాటి శ్రీను, చింతపల్లి నరేష్, బికుమాండ్ల రంగయ్య, నూకం అంజనేయులు, బోల్లే శైలెష్, పులిగిల్ల శ్రీపతిరావు,రమేష్ గోల్డ్, మాడిసెట్టి సత్యం యస్.ఐ. తదితరులు ఉన్నారు.

## ఇంటిని నిర్మించే స్థలాన్ని చదును చేసి సిద్ధంగా ఉంచాలి.!

*తిరుమలాయపాలెం, మే 31(ప్రభాత వార్త)*

ఇంటిని నిర్మించే స్థలాన్ని ముందుగా చదును చేసి సిద్ధంగా ఉంచాలని మండల ఎం.పి.ఓ సూర్యనారాయణ తెలిపారు. కాకరవాయి, రాజారం, హస్నాబాద్ గ్రామపంచాయతీలలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు. ఇల్లు మంజూరైన వారు వీలైనంత ఇంటిని నిర్మించే స్థలాన్ని ముందు చదును చేసి సిద్ధంగా ఉంచాలని, త్వరగా ఇంటి నిర్మాణం పనులు మొదలుపెట్టాలని సూచించారు. నిర్దేశిత కొలతల ప్రకారం ఇంటి నిర్మాణం చేయాలని.. ఏమైనా సందేహాలు ఉంటే హౌసింగ్ ఏఈని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్ మిథున్, ఏ.పీ.ఎం కే.వెంకటేశ్వర్లు కార్యదర్శులు పాల్గొన్నారు.

# గ్రామదేవతల ఆశీస్సులు అందరికీ ఉండాలి





*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 31*

ప్రతి గ్రామానికి కూడా గ్రామదేవతలు రక్షణ కల్పిస్తారు. అటువంటి గ్రామదేవతల ఆలయాలు శిధిలావస్థకు చేరడంతో వాటిని పునర్నిర్మించాలనే సంకల్పంతో గ్రామస్థులు ముందుకు వచ్చి దానిని పూర్తి చేయడం ఎంతో అభినందనీయం అని నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. శనివారం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో గత మూడు రోజులుగా ఎంతో వైభవంగా కొనసాగుతున్న 4 గ్రామదేవతల ఆలయాల పున:ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాలలో భాగంగా శనివారం ఆయా ఆలయాలను సందర్శించి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్మాణ కమిటి సభ్యులు ఐతరాజు యాదయ్య మరియు ఇతర కమిటి సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవార్ల ఆశీస్సులు గ్రామస్థులకు ఎల్లవేళలా ఉండాలని, అందరూ ఆనందంగా ఉండాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు, ఆయన వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అన్ని ఆలయాల విగ్రహ దాత అద్దంకి కృష్ణమాచారి, మేకల రాజిరెడ్డి, దుబ్బాక శ్రీధర్, బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, కొప్పు శ్రవణ్, దోసపాటి విష్ణుమూర్తి, పసునూరి శ్రీనివాస్, నడింపల్లి నాగరాజు, కమ్మంపాటి రాములు, బాణాల భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా నాభిశిల తృతీయ వార్షికోత్సవం



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 31*

మాధవ యాడవల్లి గ్రామ పంచాయతీ పరిదిలో సూర్య నగర్ కాలనిలో నాభిశిల (బొడ్రాయి) తృతియ వార్షికోత్సవం గ్రామ పౌరోహితులు అర్చకులు ఉత్తరపల్లి నరసింహచార్యులు, మణికంఠ చార్యులు మరియు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో కనులవిందుగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అఖండ దీపారాధన, దీక్ష కంకణం, గణపతి పూజ, పుణ్యాహవాచనం, నవగ్రహా మండప పూజ, మూలవిరాట్ పూజ మరియు హోమం నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ ,ఆశీర్వచనం, అర్చకులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయఅర్చకులు గట్టోజు విక్రమాద్వీత ,మూసోజు నవీన్ శర్మ, కొత్తపేట నరసింహచార్యులు, గుజ్జం వెంకటేశ్వర శర్మ, గ్రామస్థులు బీరవెళ్ళి నాగిరెడ్డి, బిరవెల్లి శ్రీనివాస్ రెడ్డి, బాషబోయిన కిరణ్ యాదవ్ ,భాష బోయిన ఆశోక్ ,దశరధ ,బొబ్బలి మల్లేష్ యాదవ్, పైళ్ళ నర్సిరెడ్డి ,మహేందర్ రెడ్డి, మధుసుధన్ రెడ్డి, రాజు రెడ్డి ,యాళ్ళ భూపతిరెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకట్ శ్రీధర్రెడ్డి ,ప్రధీప్ రెడ్డి, లింగయ్య ,చేత రాజు సత్తయ్య ,కుమ్మరి కుంట్ల శంకరయ్య, ప్రజ్ఞాపురం రాజు, మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 31*

ఇటీవలి మృతి చెందిన చౌటబావి గ్రామానికి చెందిన యానాల బిక్షం రెడ్డి కుమారుడు వెంకట్ రెడ్డి మృతి పట్ల సంతాపం తెలుపుతూ శనివారం మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ఆయన దశదినకర్మలో పాల్గొని 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించి వారి కుటుంబ సభ్యులకు తమ సంతాపాన్ని తెలిపారు. ఆయన వెంట కొమ్మనబోయిన రాజు ,మట్టపల్లి నాగరాజు, తెలుసూరి నరసింహ, దూదిమెట్ల వెంకటేశ్వర్లు ,సోమ గోపాల్ రెడ్డి ,సోమ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామదేవతల ఆలయాలలో ప్రత్యేక పూజలు



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 31*

నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో చేపట్టిన ముత్యాలమ్మ, మారమ్మ, కట్ట మైసమ్మ, కోట మైసమ్మ గ్రామ దేవతల ఆలయాల పున:ప్రతిష్ఠ కార్యక్రమంలో మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ శనివారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట ఆలయ నిర్మాణ కమిటి సభ్యులు, గ్రామస్థులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు .కార్యక్రమాలలో భాగంగా గ్రామంలోని ప్రజలందరూ అన్ని ఆలయాలలో కుటుంబ సమేతంగా అత్యంత భక్తి శ్రద్ధలతో బోనాలు సమర్పించడం ఎంతో సంతోషకరంగా ఉందని గ్రామంలో పండుగ వాతావరణం నెలకొందని ఆయన అన్నారు.

## మండల ప్రజలందరూ ఆనందంగా ఉండాలి



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 31*

గ్రామదేవతల ఆశీస్సులు నార్కెట్పల్లి మండల గ్రామ ప్రజలందరి పై ఎల్లవేళలా ఉండాలని, ప్రతి ఏడు లాగే పాడి పరిశ్రమలు సమృద్ధిగా అభివృద్ధి చెందాలని, నార్కెట్పల్లి మండల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని గ్రామదేవతలను ప్రార్థించారు మాజి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి. శనివారం నార్కెట్పల్లి పట్టణంలోని గ్రామ దేవతల పున: ప్రతిష్ట కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన ఆయన మాజీ ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, కొండల్ రెడ్డి, చెరువుగట్టు మాజి సర్పంచ్ మల్గ బాలకృష్ణ లతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజి సర్పంచ్ అచ్చాలు గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జరిపోతుల భరత్, లింగాల రాములు, రవిచంద్ర, నాగరాజు, రవి, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అమ్మవార్ల దయ అందరికీ ఉండాలి



*నార్కట్‌పల్లి ప్రబాతవార్త మే 31*

గ్రామదేవతల దయతో మండల ప్రజలకు ఎటువంటి కష్టాలు రాకుండా ఎల్లవేళలా కాపాడాలని కోరుతూ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజల అండదండలు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య. శనివారం

నార్కెట్‌పల్లి మండల కేంద్రంలో నూతనంగా గ్రామదేవతల పున ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు.

కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చిట్యాల మార్కెట్ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య , మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జేరిపోతుల భరత్, రాధారపు బిక్షపతి ,వేముల సత్తయ్య ,సామ కొండల్ రెడ్డి ,జాల సైదులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీపతి గణేష్, బకరం జానీ ,జిల్లా చిన్న ,మహేష్ రెడ్డి, పైళ్ళ వెంకన్న ,మహేష్ గ్రామ ప్రజలు ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

*చిట్యాల, మే 31, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను చిట్యాల మండలంలో జూన్ 3 నుండి గ్రామాల వారీగా రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ కృష్ణా నాయక్ తెలిపారు. ఈ రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## ధూమపానాలకు దూరంగా ఉండాలి

*చిట్యాల, మే 31, ప్రభాతవార్త*



ధూమ పానానికి దూరంగా ఉంటూ ఆరోగ్యవంతంగా జీవించాలని చిట్యాల ఆయుష్ హోమియో డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తయ్యబాక్ కౌసర్ అన్నారు. శనివారం 11వ అంతర్జాతీయ యోగా మాస ఉత్సవాల సందర్భంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆయుష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులకు పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యోగ పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో యోగా ఇన్స్ట్రక్టర్లు కంది బజరంగ్ ప్రసాద్, వైష్ణవి పిహెచ్సి డాక్టర్ ఈసం వెంకటేశ్వర్లు, కమ్యూనిటీ హెల్త్ ఆర్గనైజర్ నర్సింగరావు, ఫార్మసిస్టు సరిత ఆరోగ్య కార్యకర్తలు సరళ, పుష్ప ఆశా వర్కర్లు జయమ్మ, శైలజ, గీత, రజిత, సైదమ్మ తదితరులు ఉన్నారు.

## అండర్ పాస్ పనుల పరిశీలన



*చిట్యాల, మే 31, ప్రభాతవార్త*

మున్సిపాలిటీలోని జాతీయ రహదారిపై జరుగు తున్న ఫ్లైఓవర్ పనుల లో భాగంగా అండర్పాస్ ఇవ్వనున్న ప్రదేశాన్ని స్థానిక నాయకులు శనివారం పరిశీలించారు. డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, బిజెపి పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్, ఎస్సీ సెల్ మోర్చా రాష్ట్రకార్యదర్శి మాసా శ్రీనివాస్, గ్యార మరయ్య, రాదారపు గిరి, గుడిపాటి సత్తయ్య ఉన్నారు.

## పరమేష్‌కు నివాళులు అర్పించిన నాయకులు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 31*




పట్టణానికి చెందిన మిడిదొడ్డి పరమేష్ అనారోగ్యంతో అకాల వ ం ం ణ ం చెందారు. శనివారం ఆయన మృతి పట్ల స ం తా ప ం తెలుపుతూ పలువురు నాయకులు నివాళులు అర్పించారు. నార్కట్‌పల్లి మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ పరమేశ్ మృతదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించి వారికి తమ సానుభూతిని తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో మట్టపల్లి నాగరాజు, కొమ్మనబోయిన రాజు ,ముక్కెర మహేష్ తదితరులు ఉన్నారు.

## పదవీ విరమణ పొందిన పోలీసు సన్మానం

*నల్గొండ. ప్రభాతవార్త. మే 31*

జిల్లా పోలీస్ శాఖలో పనిచేయుటకు అవకాశం కలిగి ప్రజలకు సేవ చేయడం ఎంతో గర్వకారణం అని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా పోలీస్ శాఖలో దాదాపు 40 సంవత్సరాల కాలం పాటు విధులు నిర్వర్తిస్తూ నేడు పదవి విరమణ పొందుతున్న పోలీసు అధికారులు ఎస్.ఐ ఎం.డి ఖాసీం, ఏ.ఎస్.ఐ లు కె.నరసింహ రెడ్డి, పి.శేఖర్ లను జిల్లా పోలీస్ కార్యాలయంలో యస్.పి ఘనంగా సత్కరించి వారు పోలీసు శాఖకు అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందిస్తూ పదవి విరమణ పొందడం అభినందనీయం అని అన్నారు. మీ యొక్క సేవలు, అనుభవాలు పోలీస్ శాఖకు చాలా అవసరం ఉంటాయని అన్నారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది సహజం అని, పదవి విరమణ అనంతరం




ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని అన్నారు. పదవి విరమణ పొందిన అనంతరం కూడా పోలీసు కుటుంబ సభ్యులేనని, ఏలాంటి ఇబ్బందులు, సమస్యలు ఉన్నా ఎల్లప్పుడు అండగా ఉంటామని అన్నారు. అనంతరం వారికీ అందవలసిన ఆర్ధిక సదుపాయాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ శ్రీనివాసులు, ఆర్.ఐ సంతోష్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇండ్లు ఇవ్వాలని ఎమ్మెల్యేకు వినతి

*నిడమనూరు (ప్రభాతవార్త) మే 31*

నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరుతూ శనివారం తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) ఆధ్వర్యంలో నిడమనూరులో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో ఉన్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని వినతిపత్రంలో కోరారు. రెండవ విడత లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం నాయకులు చిత్రం ప్రసాద్, అలుగుల



వెంకట్ రెడ్డి, వద్ది రెడ్డి వెంకట్ రెడ్డి ,అట్టెం రవి చాపల శ్రీనివాస్, అరుణ్,ఎండి కరీం, నామ లింగయ్య, బత్తుల సూరయ్య, నాతి శ్రీనివాస్, పెద్ద బోయిన అశోక్, నరహరి, ఉమ్మడి వెంకట్ రెడ్డి,వనమాల కోటి, ఎం.రమణ, సైదిరెడ్డి, బొంగరాల శ్రీనివాస్, శివ కృష్ణ పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# నిరు పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి

**నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూర్ జై వీర్ రెడ్డి**

*నిడమనూరు, ప్రభాతవార్త, మే 31*



: కాంగ్రెస్ ప్రభుత్వం లో నిరుపేదలకు మెరుగైన వైద్య సెవెన్ అందించేందుకు కృషి చేస్తామని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. శనివారం నిడమనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రూ. కోటిన్నర వ్యయంతో నిర్మించిన నూతన భవనాన్ని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, డిఎంహెచ్వో పి శ్రీనివాస తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు విద్య, వైద్య రంగాలకు, మౌలిక వసతులు కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ఏం లేని కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా వైద్య సదుపాయంలో రూ. 5 లక్షల నుంచి 10 లక్షల వరకు పెంచిన ఘనత కాంగ్రెస్కే దక్కిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి పేదవాడికి కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు . త్వరలోనే నిడమన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పూర్తిస్థాయి ఫర్నిచర్ ను అందజేస్తామన్నారు.ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రూ. 1.56 కోట్ల రూపాయలతో నిడమనూరుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేసిందన్నారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ నిడమనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 24 గంటల వైద్య సేవలు అందిస్తామని చెప్పారు. అనంతరం మండలంలోని పార్వతీపురంలో రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో కేస రవి, తాసిల్దార్ జంగాల కృష్ణయ్య మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, మేరెడ్డి వెంకట్ బాబు, వల్లబ్ రెడ్డి, కొండ శ్రీనివాస్ రెడ్డి , లక్షీ ్మ నరేష్, ఉన్నం చిన్న వీరయ్య, విజయ్ కుమార్ గౌడ్ అంకతి వెంకటరమణ, చేకూరి వంశీ, ఉన్నం సత్యనారాయణ ,ముంగి శివ మారయ్య, శంకర్ యాదవ్, బొల్లం శ్రీనివాస్, ఉన్నం చిన్న వెంకటేశ్వర్లు, తిరుపతయ్య చారి, అల్లంపల్లి ప్రసాద్, యాకూబ్ పాషా, ఆర్ కృష్ణ, యాదగిరి, చరక శ్రీను, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 6 లోగా దరఖాస్తులు చేసుకోండి.

*త్రిపురారం. ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మినీ బాలికల గురుకుల పాఠశాలలో ప్రవేశం పొందగో రు ఆసక్తిగల అర్హులైన అభ్యర్థులు జూన్ 6 లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఆ శాఖ ప్రాంతీయ సమన్వయకర్త ఈ. బలరాం నాయక్, పాఠశాల ప్రిన్సిపల్ వై. భారతి లు అన్నారు. శనివారం వారు ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ 2025 26 విద్యా సంవత్సరంలో 1వ తరగతి లో 30 సీట్లతో పాటు 2వ తరగతిలో14, 3వ తరగతిలో 6, 4వ తరగతిలో 4, 5వ తరగతిలో 10 ఖా ళీ సీట్లకు గాను ఆసక్తిగల అర్హులైన అభ్యర్థులు జూన్ 6 సాయంత్రంలోగా దరఖాస్తు తో పాటు ఆధార్, రేషన్ కార్డులు జత చేసి పాఠశాలలో అందజేయాలన్నారు. మండలానికి చెందిన విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని,వచ్చే నెల 9న ఉదయం 10 గంటలకు లాటరీ పద్ధతి ద్వారా విద్యార్థులు ఎంపిక చేసి పదవ తేదీన ఎంపికైన విద్యార్థుల జాబితా పాఠశాల నోటీస్ బోర్డులో పెట్టను న్నట్లు తెలిపారు.



## పొగాకు వినియోగం వల్ల దుష్పరిణామాలు

*త్రిపురారం. ప్రభాతవార్త:*



పొగాకు, పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహనతో కూడిన అప్రమత్తత అవసరమని మండల వైద్యాధికారి మాలోతు సంజయ్ నాయక్ అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు, పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల ఊపిరితిత్తుల సమస్యలతో పాటు క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని వాటిని నియంత్రణకు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. సిహెచ్ఓ మాతంగి వెంకయ్య, సూపర్ వై జర్ కమలమ్మ, సిబ్బంది జ్యోతి, ధనలక్షి ్మ, లెల్లెందుల నళి నీ కాంత్ తదితరులున్నారు.

# నల్లగొండ వార్త



## నేటి నుంచి కందిబండలో ప్రతిష్ట మహోత్సవములు

**భజన కోలాటములు పోటీలు**

*మేళ్లచెరువు మే 31 ప్రభాతవార్త*



మండలంలోని కందిబండ గ్రామంలో జూన్ 1వ తేది ఆదివారం నుంచి గ్రామ బొడ్రాయి పునః ప్రతిష్ట, నూతనంగా నిరి ్మంచిన శ్రీభ వానీశ సమేత శ్రీచ ెన్నకేశ వస్వామి దేవాలయంలో ఎ ునః ప్రతిష ్ట కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వ హించేందుకు కందిబండ చెన ్నకేశవ డెవలప్మెంట్ సొసైటి నాబి శిల ప్రతిష్ట కెసిడిఎస్ కమి టిఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లను సిద్ధం చేశారు. 5 రోజులపాటు ప్రతిష్ట మహోత్సవములు, భజన కోలాటములు, ముగ్గులు, వివిధ సాంస్కృతిక, జానపద కార్యక్రమా ల పోటీలు గొప్పగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. గ్రామ ప్రజలు, గ్రామానికి సంబంధించిన బంధువులు, మిత్రులు,భక్తులు ప్రతిరోజు దైవ కార్య క్రమా లలో పాల్గొనాలని నిర్వహణ కమిటి వారు పిలుపునిచ్చారు

## వైభవంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు

*మేళ్లచెరువు మే 31 ప్రభాతవార్త*



స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్లో వేంచేసియున్న శ్రీకోదండరామ ఆలయంలో శనివారం సందర్భంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు, సుదర్శన హోమములు, పల్ల కీ సేవలు, అభిషేకములు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కా ర్యక్రమాల్లో సుదర్శనం ప్రసాదాచార్యులు,మోహన కృష్ణమాచార్యులు,నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు,బట్టర్ శేషు,స్వర్ణ యాజి వెంకటనారాయణ,వామదేవ శివాచార్య,మారేపల్లి పవన్ కువ ారాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జిల్లా అడిషనల్ కలెక్టర్ గా ఏ. భాస్కరరావు

*భువనగిరి ,మే 31 ప్రభాతవార్త :*



యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ గా (లోకల్ బాడీ) ఏ .భాస్కర్ రావును నియమిస్తూ ప్రభ ుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ గా యాదాద్రి భువనగిరి జిల్లాలో విధులు నిర్వహించారు. అనంతరం యాద ాగిరిగుట్ట ఈవోగా బదిలీపై వెళ్లారు. ఇటీవల ఆయన బదిలీ అయ్యారు . పోస్టింగ్ కోసం వెయిటింగ్ చేస్తున్నా ఏ .భాస్కరావును యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ గా బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు.

# పొగాకు ఉత్పత్తులను బహిష్కరించండి



***కోదాడ, మే 31, ప్రభాతవార్త:***
కార్మికులు పొగాకు ఉత్పత్తులను వినియోగాలను బహిష్కరించాలని కోదాడ సబ్ కోర్ట్ సీనియర్ సివిల్ జడ్జి కే సురేష్ పేర్కొన్నారు శనివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కార్మికులకు ఏర్పాటు చేసిన లీగల్ అవేర్నెస్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. కార్మికులు తమ పనిలో,ఇంటిలో పొగాకు ఉత్పత్తుల వాడకం చేయకూడదన్నారు. పొగాకు ఉత్పత్తులలోని నికోటిన్ వలన ఆరోగ్యం క్షీ ణిస్తోందని, క్షణిక తృప్తి ఉంటుందని,తర్వాత క్యాన్సర్,కాలేయ సమస్యలు,పేగు,నోటి పూత,బీపీ,షుగర్,కిడ్నీ ఇతర అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. పొగాకు ఉత్పత్తుల అమ్మకాలు నిషేదించేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. పొగాకు ఉత్పత్తుల లోని రసాయనాలు కనిపించని మహమ్మారి లా మనిషిని దహించి వేస్తాయన్నారు. పొగాకు ఉత్పత్తుల నియంత్రణ కోసం చట్టాలున్నాయని, వాటి ద్వారా శిక్షలు వుంటాయని, పొగాకు ఉత్పత్తుల ఆకర్షణీయమైన ప్రకటన లకు మోసపోవద్దని, పొగాకు ఉత్పత్తుల నియంత్రణలో, వాడకం లో ప్రజలు చైతన్యవంతులు కావాలని కోరారు. అనంతరం మున్సిపల్ కార్మికులతో పొగాకు, సిగరెట్లు వాడబోమని ప్రతిజ్ఞ చేయించారు.బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ2 క్లాసు మేజిస్ట్రేట్. సత్యనారాయణ, న్యాయవాదులు గట్ల నర్సింహారావు,ఈదుల కృష్ణయ్య, నాళం రాజయ్య,కోడూరు వెంకటేశ్వరరావు ,సామ నవీన్, హుస్సేన్,మంద ఎ ా ం క ే ట ే శ ే ్ వ ం ే ్ ల , హేమలత,కోదండపాని,సక్రునాయక్, మండల లీగల్ సర్వీస్ కమిటీ మోనిక,అనిత,లీగల్ వాలంటీర్లు,మున్సిపల్ మేనేజర్ రాబిన్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ బయలుదేరిన ఎమ్మార్పీఎస్ శ్రేణులు



***చిలుకూరు మే 31 ప్రభాతవార్త***
మందకృష్ణ మాదిగ 27 వ తారీఖున ఢిల్లీలో పద్మశ్రీ అవార్డు అందుకొని తిరిగి తెలంగాణ గడ్డపై వరంగల్ వస్తున్న సందర్భంగా మందకృష్ణ కు స్వాగతం పలికెందుకు చిలుకూరు మండలం నుండి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాలు నాయకులు శనివారం భారీగా బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ మండల అధ్యక్షుడు మల్లె పంగు సూరిబాబు మాదిగ ఎం ఎస్ పి కోదాడ టౌన్ అధ్యక్షుడు షేకు మోలానా ఎం ఎస్ పి అధికార ప్రతినిధి మేరిగా రామారావు జిల్లా ఉపేందర్ కందుకూరి ఎల్లయ్య కాంపాటి గురవయ్య( వార్త)సిద్దెల శ్రీను నూక పొంగు సైదులు కందుకూరి రాకేష్ గజ్జి సైదులు వీరబాబు తదితరులు ఉన్నారు.

# ఘనంగా అహల్యభాయ్ హోల్కర్ జయంతి

***యాదగిరిగుట్ట మే 31 ప్రభాతవార్త:***
యాదగిరిగుట్ట పట్టణంలో అహల్యభాయ్ 300 వ జన్మదినాన్ని పురస్కరించుకొని శోభ యాత్ర నిర్వహించిన బిజెపి శ్రేణులుఈ కార్యక్రమ లో జిల్లా కన్వీనర్ పాదరాజు ఉమాశంకర్, కో కన్వీనర్ (మహిళా మోర్చా) జిల్లా అధ్యక్షురాలు మాధురి చంద్ర అధ్యక్షతన నిర్వహించారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు , విశిష్ట అతిథిగా జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ అహల్యాబాయ్ 300 వ సంవత్సరాల క్రితమే సతీసహగమనాన్ని మహిళలకు ఆస్తిలో వాటాన్ని అదేవిధంగా పిల్లలు లేని వాళ్ళకి దత్తత తీసుకోవచ్చు అనేటువంటి కార్యక్రమాల్ని చేపట్టారు అని అన్నారు... ఆనాటి మొగలలు హిందూ దేవాలయాలను, దురాక్రమ పాలుచేస్తే అహల్యభాయ్ తిరిగి వాటిని పునర్నిర్మించి శివ భక్తురాలు అయ్యింది. దీరవనిత అహల్యాబాయ్ మహేశ్వరి ప్రాంతంలో ఇండస్ట్రీలను స్థాపించి మహేశ్వరి చీరలకు వన్నె తెచ్చారు. కులాలకు వ్యతిరేకంగా అందరూ ఒకటే అనేటువంటి నినాదంతో వారి పిల్లల కూడా కులాంతర వివాహాలు చేసి ఆనాడే అందరం ఒకటే అనేటువంటి భావనను నింపారు.. ఇలాంటి గొప్ప వ్యక్తిని తీరవనితను రాష్ట్ర ప్రభుత్వం పాఠ్యాంశ పుస్తకాలలో చేర్చాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షులు



కర్రే ప్రవీణ్. రూరల్ అధ్యక్షురాలు గుంటుపల్లి మహేశ్వరి. ఈ కార్యక్రమ మెంబెర్స్, దయ్యాల కుమారస్వామి, సృజన్ గౌడ్,దాసరి మల్లేశం, వేముల అశోక్, రచ్చ శ్రీనివాస్, అచ్చయ్య, చందుపట్ల వెంకటేశ్వర్లు,మాధవి, లక్షి ్మ, బలరాం, గాయత్రి భజన భక్తి మండలి మహిళలు, హరే కృష్ణ హరే రామ భజన భక్తి మండలి వారు,జిల్లా ఆపై నాయకులు, అన్ని మండలాల కన్వీనర్స్, కో కన్వీనర్స్,మహిళలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు..

## రాష్ట్రంలోనే ఆదర్శంగా కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం.



***.కోదాడ, మే 31, ప్రభాతవార్త:***
తెలంగాణ రాష్ట్రంలోనే కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం వివిధ సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నదని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల. సీతారామయ్య అన్నారు.!! శనివారం స్థానిక పెన్షనర్స్ భవన్ లో 26వ జన్మదిన వేడుకలను కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన మే నెలలో జరుపుకునే!! విశ్రాంత ఉద్యోగు!!ల పుట్టినరోజు వేడుకలను సామూహికంగా కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా!!వారు మాట్లాడుతూ ఆనందంగా, సంతోషంగా ఉంటేనే ఆరోగ్యానికి మంచిదని ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. కోదాడ సంఘం వారు చేసే కార్యక్రమాలను చూసి రాష్ట్రవ్యాప్తంగా ఇతర పెన్షనర్లు అనుసరిస్తున్నారని ఇది తమ సంఘానికి ఎంతో గర్వకారణం అన్నారు. అనంతరం పుట్టినరోజు జరుపుకుంటున్న వారిని శాలువా, మెమొంటో తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు,రఘువర ప్రసాద్, విద్యాసాగర్, ,పొట్ట జగన్మోహన్ రావు,అమృత రెడ్డి, వరప్రసాద్, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తిరంగా ర్యాలీ



***తుర్కపల్లి ,మే 31 ప్రభాత వార్త***
తుర్కపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం నుండి ప్రధాన చౌరస్తా వరకు బిజెపి నాయకులు జాతీయ జెండాను చేత పట్టుకొని దేశభక్తి నినాదాలతో ర్యాలీని నిర్వహించారు. అనంతరం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ దిగ్విజయంగా సందర్భంగా ర్యాలీని నిర్వహిస్తున్నట్లు తె లి పా ం ే ్ . భారతదేశం శాంతిని కోరే దేశమని, పాకిస్తాన్ తో చేసింది యుద్ధం కాదని ,భారత్ యుద్ధం చేసుంటే ప్రపంచ పటం నుండి పాకిస్తాన్ కనబడకుండా పోయేదని, భారత్ శక్తి ఏందో చూపించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరంగా ర్యాలీ జిల్లా కన్వీనర్ బుల్లెట్ మాధురి, జిల్లా ఉపాధ్యక్షుడు యాట పెంటయ్య, మాజీ మండల అధ్యక్షులు కందుకూరి చలమయ్య, కొక్కొండ లక్షీ ్మనారాయణ, శత్రు నాయక్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు ,ఆకుల రమేష్, దొంకన రాజు గౌడ్, ధ్యాన బోయిన సత్యనారాయణ ,జక్కుల వెంకటేష్, ఏడుమూల ఆంజనేయులు, కనకయ్య, బొల్లు నరసింహ, రమేష్ నాయక్, నరేందర్ నాయక్, మేకల పాండు, భాస్కర్, పాముల ప్రవీణ్, కూరేళ్ల సందీప్ చారి, ఇమ్మడి సంతోష్ కుమార్, నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పౌర హక్కుల ప్రాధాన్యత తెలుసుకోవాలి




***హుజూర్‌నగర్‌టౌన్ మే 31 ప్రభాతవార్త***
రాజ్యాంగం ద్వారా పౌరులకు లభించిన పౌర హక్కుల ప్రాధాన్యతను ప్రతి ఒక ్కరు తెలుసుకోవాలని ఏఎస్ఐ బలరాంరెడ్డి, రెవిన్యూ ఆర్ఐ మహ్మద్ షరీఫ్ అన్నారు. శనివారం మున్సిపాల్టీ పరిధిలోని మల్లన్ననగర్‌లో అధికారులు పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి హకు ్కలతో పాటు బాధ్యతలు ఉంటాయని అన్నారు. సమాజంలో కుల, మత, వర్ణ, వర్గ విభేదాలు లేకుండా అందరు చట్టానికి లోబడి సోదరభావంతో మెలగాలన్నారు. కుల వివక్షత నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలోముని ్సపల్ అధికారులు మెరిగ అశోక్,షేక్ జానీపాష,మాజీ కౌన్సిలర్ జకు ్కల శంభయ్య,కోడి ఉపేందర్ యాదవ్,స్థానిక వార్డు ప్రజలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల మహాసభకు వెళ్లిన నాంపల్లి జర్నలిస్టులు



***నాంపల్లి,31మే.ప్రభాతవార్త:***
తెలంగాణ జర్నలిస్టులఫోరం తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకోసం 2001,మే 31న అతికొద్దిమందితో ఏర్పడి సబ్బండ వర్గాలను,అఖిల పక్షాలను ఐక్యం చేసి రాష్ట్ర సాధనే లక్ష్యంగా పనిచేసి ప్రత్యేక రాష్ట్ర సాధనలో ప్రముఖ పాత్ర పోషించిందని నల్లగొండ జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గాలెంక గురుపాదం అన్నారు.మే 31,శనివారం నాటికి 25వ సంవత్సరంలోకి టిజెఎఫ్ అడిగిడిన సందర్భంగా హైద్రాబాద్ జలవిహార్‌లో తలపెట్టిన రజతోత్సవ రాష్ట్ర మహాసభ జాతరకు నాంపల్లినుండి జర్నలిస్టులతో కలిసి వెళుతన్న సందర్భంగా ఆయన మాట్లాడారు. మహాసభకు బయలుదేరేముందు నాంపల్లిలోని అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు.అనంతరం మహాసభ పోస్టర్లను ప్రదర్శించి,వాహనాలలో జర్నలిస్టులతో కలిసి హైద్రాబాద్ తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో జిల్లా చైల్డ్ వెల్ఫేర్ మెంబర్ ఈద భాస్కర్,మండల టియుడబ్ల్యూజె 143 మునుగోడు నియోజకవర్గ ఉపాధ్యక్షులు కామిశెట్టి ప్రెస్ యాదయ్య,అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గడ్డం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు జి.విజయ్‌కుమార్,కర్నాటి భక్త తుకారాం,గౌరవాధ్యక్షుడు కోట అయోధ్య, కార్యదర్శి గాలెంక లింగస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## కడుపునొప్పి భరించలేక వ్యక్తి మృతి

***మే 31 ప్రభాతవార్త తిప్పర్తి*** కంకణాలపల్లి గ్రామం చెందినా గంటేకంపు కృష్ణయ్య 42 పది సంవత్సరాలు నుండి కడుపునొప్పి తో బాధపడుతూ స్త చికిత్స చేయించుకున్నప్పటికీ తగకుండా దానికి తోడు షుగర్ వ్యాధి రావడంతో విపరీతమైన అనారోగ్య సమస్యలను భరించలేక జీవితంపై విరక్తి చెంది శనివారం తన ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఇనుప కొండికి పంచతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అతని భార్య సుమ లత ఫిర్యాదు మేరకు ఎస్సై బి.సాయిప్రశాంత్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.మృతుడికి భార్య ఒక కూతురు 12 సంవత్సరాలు, ఒక కొడుకు ఏడు సంవత్సరాలు సంతానం కలరు.

# విత్తనాల విక్రయాలలో పారదర్శకతను పాటించాలి

### టాస్క్ ఫోర్స్ అధికారి వై గిరిప్రసాద్

మిర్యాలగూడ. మే 31 ప్రభాతవార్త:

ప్రస్తుత వానాకాలం సీజన్లో రైతులకు అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచడంతోపాటు, నకిలీ విత్తనాలకు ఆస్కారం లేకుండా రైతులను ఇబ్బంది పెట్టకుండా పూర్తి పారదర్శకతతో విక్రయించాలని జిల్లా అంతర్గత తనిఖీ బృందం అధికారి వై.గి రి ప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని కిసాన్ సీడ్స్, రైతుమిత్ర సీడ్స్ తదితర విత్తన విక్రయ దుకాణాలను ఇంచార్జ్ వ్యవసాయ సహాయ సంచాలకులు ధీరావత్ సైదా నాయక్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తన విక్రయ డీలర్లు రైతులకు నాణ్యమైన మెరుగైన సేవలు అందించడంతోపాటు ఆయా దుకాణాలలో విధిగా ధరల పట్టిక, నిల్వల బోర్డులు, రిజిస్టర్లు తదితర అన్ని రకాల రికార్డులను నిర్వహించడంతోపాటు రైతులకు విక్రయ రసీదు తప్పకుండా ఇవ్వాలన్నారు. రైతులు విత్తనాల కొనుగోలు సమయంలో పూర్తి అవగాహనతో కూడిన అప్రమత్తతో



వ్యవహరించాలని ఆకర్షణీయమైన ప్రకటనలకు మోసపోకుండా నాణ్యత ప్రమాణాలు గల విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. అనంతరం దామర చర్ల మండలంలో విత్తన విక్రయ దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి డీలర్లకు పలు సూచనలు చేశారు.

# ఆధునిక యాంత్రికరణ సాగును ప్రోత్సహించాలి

### డాక్టర్ జి.ఆర్ రామకృష్ణ మూర్తి.

మిర్యాలగూడ. మే 31 ప్రభాతవార్త:

వ్యవసాయ సాగులో అనవసరమైన ఖర్చులను తగ్గించి అందుబాటులో ఉన్న ఆధునిక యాంత్రికరణను వినియోగించుకొని సమయం డబ్బు ఆదా చేసుకోవాలని హైదరాబాద్ నార్మ్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ జి ఆర్ రామకృష్ణ మూర్తి అన్నారు. "వికసిత్ కృషి సంకల్ప అభియాన్ "కార్యక్రమంలో భాగంగా ప్రయోగశాల నుంచి భూమికి అనే నినాదంతో చేప ట్టిన రైతుల వద్దకే వ్యవసాయ శాస్త్రవేత్తలు కార్యక్రమంలో బాగా శనివారం మిర్యాలగూడ మండలం జప్తి వీరప్ప గూడెం గ్రామంలో గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ఐ సి ఏ ఆర్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వాన కాలంలో సాగుకు రైతులను సంసిద్ధం చేసే కార్యక్రమం పై శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారుల బృందాలు రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డిపల్లి కేవీకే సస్యరక్షణ శాస్త్రవేత్త డి ఆదర్శ్ మాట్లాడుతూ ఆనా కాలానికి అనువైన పంటలు, అధిక దిగుబడిచే విత్తనాల రకాలు ఎరువుల యాజమాన్య పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, యాంత్రీకరణ, భూసార పరీక్షలు డ్రో న్ వినియోగం,



నేరుగా విత్తే వరి సాగు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా పంటల మార్పిడితోపాటు పట్టు పరిశ్రమవైపు ముగ్గు చూపాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పలు రాయితీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.సమగ్ర వ్యవసాయంతో పాటు, వ్యవసాయా నుబంధ రంగాలైన వరితో పాటు కూరగాయలు, పండ్ల మొక్కలు, పెరటి కోళ్లు, పశువులు, చేపల పెంపకం తదితరముల ద్వారా అధిక లాభాలు పొందవచ్చన్నారు. శాస్త్రవేత్తలు డాక్టర్ యామిని, ఏఈఓ షఫీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సందడి చేసిన బద్మాషులు చిత్ర బృందం

మిర్యాలగూడ, మే 31 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలో శనివారం బద్మాషులు సినిమా చిత్ర బృందం సందడి చేసింది.పట్టణంలోని రాఘవ థియేటర్ వద్దకు వెళ్లి ప్రేక్షకులతో ముచ్చటించింది. తొలుత స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తో కలిసి జూన్ 6న విడుదల కాబోతున్న బద్మాషులు సినిమా బ్రోచర్లు ను విడుదల చేశారు.కథానాయకులు చింతల మహేష్, విద్యాసాగర్ కారంపూరి, మురళీధర్ గౌడ్, దర్శకుడు శంకర్ చేగూరి లు సినిమాలోని సంభాషణలను చెప్పి ప్రేక్షకులను కొంతసేపు అలరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్మాషులు సినిమా ప్రొమోషల్ సాంగ్ జిందగీ బిలాతే సాంగ్ విడుదల చేయడం జరిగిందని ఈ సాంగ్కు,సినిమా టీజర్ కు మంచి స్పందన వస్తుందన్నారు.మహేష్ చింతల, విద్యాసాగర్ కారంపురి, మురళీధర్ గౌడ్ లీడ్ రోల్స్లో నటించిన చిత్రం ఖిబద్మాషులుఖి శంకర్ చేగూరి దర్శకత్వంలో బి. బాలకృష్ణ, ఇ.రామ శంకర్ నిర్మించారని తెలిపారు.ఇది మన ఊరి కథ అనే విధంగా ఈ చిత్రంలో పాత్రలు చాలా సహజంగా ఉంటాయన్నారు. డైరెక్టర్ శంకర్ చేగూరి. వంద శాతం జనాలను





రెండు గంటలు నవ్వించాలనే ఉద్దేశ్యంతో బద్మాషులు చిత్రాన్ని తెరకెక్కించారని తెలిపారు.తమ సినిమాని జూన్ 6న థియేటర్లో చూసి ప్రేక్షకులు విజయవంతం చేయాలని కోరారు. కథానాయకుడిగా నటించిన మహేష్ చింతల ఇదే నియోజకవర్గంలోని అడవిదేవులపల్లి మండలానికి చెందిన వ్యక్తి కావడం, అతను మిర్యాలగూడ లోనే విద్యాభ్యాసం చేయడంతో అతని మిత్రులంతా మహేష్ ను ఘనంగా సన్మానించారు. సినిమా విజయవంతమై మంచి గుర్తింపు తెచ్చుకోవాలని

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాన పనులను ప్రారంభించిన,హౌసింగ్ పి డీ రాజ్ కుమార్

మాడుగులపల్లి, మే 31ప్రభాత వార్త

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టా త్మాకంగా తీసుకొని, పేదలకు సొంత ఇంటి కలను నేరవెర్చేందుకు, ప్రభుత్వం అందించనున్న సంక్షేమ పథకాలలో, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం,ముఖ్యమైనదని ప్రతి పేద వానికి సొంత ఇంటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మాడుగులపల్లి మాజీ జెడ్ పి టీ సి పుల్లెం ల సైదులు మాట్లాడారు. మాడుగులపల్లి గ్రామంలో 81 మంది లబ్దిదారులకు మంజూరైన ఇండ్ల ను శనివారం నాడు, కోదూరు లక్ష్మమ్మ, కట్టా సుజాత, జీల్గూరి క్రిష్ణయ్య లకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి గాను. హౌసింగ్ పి డీ రాజ్ కుమార్, హౌసింగ్ డీ ఈ రామ నర్సింహా రెడ్డి, హౌసింగ్ ఎ ఈ జ్యోతి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఖాసీం లతో కలసి ముగ్గుపోసి, భూనాది పనులను ప్రారంభించారు. కార్యక్రమం కాంగ్రెస్ నాయకులు మాడుగులపల్లి మాజీ జెడ్ పి టీ సి పుల్లెం ల సైదులు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఎరుకల వెంకన్న, ఆరూరి నరేష్, గ్రామస్తులు కోదూరి వెంకటయ్య, మల్లేపల్లి కొండయ్య తదితరులున్నారు.



## మిర్యాలగూడ వార్త

జూన్ 2న నేరుగా కళాశాలలో ప్రవేశం ప్రిన్సిపాల్ స్వరూప

మిర్యాలగూడ. మే 31 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల( బాలికల) దామర చర్ల యందు 2025 2026 విద్యాసంవత్సరానికి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఉన్న ఖాళీల ప్రవేశాలకు ఈనెల 2న విద్యార్థులు హాజరు కావాలని కళాశాల ప్రిన్సిపాల్ స్వరూప తెలిపారు. శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రథమ సంవత్సరం హెచ్ ఈ సి, సీఈసీ, అకౌంట్స్ అం డ్ టాక్సే షన్( ఏ టి), ఎలక్ట్రానిక్స్ కామర్స్ అండ్ టాక్సే షన్( ఈసిటీ) కోర్సులలో ప్రవేశం పొందగో రు ఆసక్తి అర్హత గల విద్యార్థినీ లు అవసరమైన ధృ వపత్రాలతో నేరుగా కళాశాలలో ప్రవేశానికి హాజరుకావాలన్నారు. అదనపు సమాచారం కొరకు కళాశాల పని వేళల్లో సంప్రదించాలన్నారు.

# భూసమస్యల పరిష్కారానికై రెవెన్యూ సదస్సులు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి.

మాడుగులపల్లి, మే 31ప్రభాతవార్త

గత ప్రభుత్వం తీసుకు వచ్చిన ధరణి పోర్టల్ తో, వచ్చిన అనేక చిక్కుముడులకు, ప్రత్యామ్నయంగా నేడు, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టం తో, ఆ సమస్యలకు చెక్ పెట్టను ందని , అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి మండలాలలో, గ్రామాలలో, రెవెన్యూ సదస్సులను ప్రభుత్వం అధికారుల చేత నిర్వహించనున్నదని, మాడ గుగుల పల్లి మండల వ్యాప్తంగా, జూన్ 3 తారీకు నుండి 16 తారీకు లోపు



ప్రతి గ్రామంలో, రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు, తహసీల్దార్ ఎస్ సురేష్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ కత్తుల సైదులు,, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ల ఆధ్వర్యంలో గ్రామాలలో, రైతులకు, అవగాహన కల్పించనున్నందున, గ్రామాలలోని, రైతులు, మహిళలు, యువత అన్ని వర్గాల ప్రజలు పాల్గొని తమకున్న, అపోహాలను నివృత్తి చేసుకోవలసినదిగా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి మండల ప్రజలను కోరారు.

# ధాత్రుత్వం చాటుకున్న గ్రామస్తులు



మాడుగులపల్లి, మే 31ప్రభాత వార్త

మండలంలో ని, కల్వల పాలెం గ్రామానికి చెందిన, బొమ్మకంటి సైదమ్మ (50) గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యం తో, ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతి చెందగా, ఆ పేద కుటుంబానికి చేదోడుగా, గ్రామస్తులు, చేయి, చేయి కలిపి 20,000 ను మృతురాలికుటుంబ సభ్యులకు అందచేశారు. కార్యక్రమం లో గ్రామస్తులు పోకల రాజు, నాంపల్లి జగన్, కేసాని శ్రీను,దాట్ల సంపత్ రావు,చింత కాయల నాగయ్య, చిట్యాల శ్యాం, బొమ్మకంటి సంతోష్, చిట్యాల వెంకటేష్, కోడి సైదులు తదితరులున్నారు.

# పెన్షనర్ల ఉద్యోగుల రాయితీలను వెంటనే చెల్లించాలి

## పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి

*నేరేడుచర్ల మే 31 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు. ఉద్యోగులకు చెల్లించాల్సిన రాయితీలను వెంటనే చెల్లించాలని సూర్యాపేట జిల్లా పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు, ఆయన శనివారం నేరేడుచర్ల లోని పెన్షనర్ల భవనంలో నిర్వహించిన సాముహిక జన్మదిన వేడుకలు, ఇటీవల కోదాడలో నిర్వహించిన పెన్షనర్లరాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో గెలుపొందిన జిల్లా క్రీడాకారులను సన్మానించిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మూడు డిఏలు, కాంగ్రెస్ ప్రభుత్వంలో రెండు డీఏలు చెల్లించాలని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు వరకు కనీసం రెండు డీఏ లు అయినా చెల్లించాలని కోరారు, రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు ఒకటవ తారీఖు మాత్రం అందజేస్తున్నారని కానీ బకాయిలు ఉన్న ఎలాంటి రాయితీలు చెల్లించడం లేదని ఆరోపించారు, పి





ఆర్ సి ఇవ్వడం లేదని, ఈ హెచ్ ఎస్ కార్డుల ద్వారా ఉచిత వైద్యం అందడం లేదన్నారు, కార్పొరేట్ ఆసుపత్రులకు ప్రభుత్వం ఈ హెచ్ ఎస్ కార్డుల బిల్లులు చెల్లించకపోవడం వల్ల వైద్య సేవలు అందించడం లేదన్నారు, తక్షణమే ఈ హెచ్ ఎస్ కార్డులు అందజేసి ఉచిత వైద్య సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు, తమ వేతనం నుండి ఒక శాతం ప్రభుత్వం మరొక శాతం కలుపుకొని బీమా కంపెనీ సహకారంతో హెల్త్ కార్డులు అందజేయాలని కోరారు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు రావలసిన రాయితీలు ప్రభుత్వం రెండు నుండి మూడు సంవత్సరాల వరకు చెల్లిస్తుందని హైకోర్టుకు వెళ్లిన పెన్షనర్లకు మాత్రం రెండు నెలలో చెల్లించాలని హైకోర్టు ఆదేశించగా కోర్టుకు వెళ్లిన వారికి మాత్రమే ప్రభుత్వం అందజేస్తుందని కోర్టుకు వెళ్లిన వెళ్లకపోయినా పెన్షనర్ లందరికీ ఒకే విధంగా రాయితీలు అందజేయాలని కోరారు, ఈ సమావేశంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు వారి పెళ్లి చంద్రశేఖర్ రావు. నేరేడుచర్ల పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి. ప్రధాన కార్యదర్శి పొతగంటి సత్యనారాయణ. కోశాధికారి బండి బుద్ధారెడ్డి. నేరేడుచర్ల. హుజూర్నగర్ సంఘాల అసోసియేట్ అధ్యక్షులు చావా వీరభద్రరావు. ఎం ఎస్ ఎన్ రాజు. హుజూర్ నగర్ సంఘం అధ్యక్షుడు చెన్న సోమయ్య. ప్రధాన కార్యదర్శి కొప్పుల వీరారెడ్డి. భవన నిర్మాణ కమిటీ కోశాధికారి ఉప్పల లక్ష్మారెడ్డి. పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి. బొడ్డుపల్లి సుందరయ్య. సుభాష్ చంద్రబోస్. పెన్షనర్లు. కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# ఉపాధి కూలీల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

*హుజూర్ నగర్ రూరల్ మే 31*

ఉపాధి హామీ కూలీల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించి వారి సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ డిమాండ్ చేశారు, శనివారం హుజూర్ నగర్ లోని ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం సీనియర్ అసిస్టెంట్ దుర్గా ప్రసాద్ కు వినతి పత్రం అందజేసిన సందర్భంగా మాట్లాడుతూ వామపక్షాల పోరాటాల ఫలితంగా 2005లో వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం బడ్జెట్లో కేవలం 73 వేల కోట్లు రూపాయల నామమాత్రంగ కేటాయించి చేతులు దులుపుకుందని విమర్శించారు, ఉపాధి చట్టంతో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాయన కార్మికులకు పని దొరికి వలసలు నిలిచాయన్నారు కానీ మోదీ కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడేలా



ఉపాధి హామీ చట్టం లేకుండా కుట్ర చేస్తున్నారని దాన్ని తిప్పి కొట్టాల్సిన బాధ్యత కార్మికులపై ఉందన్నారు వ్యవసాయ రంగంలోకి యంత్రాలు రావడంతో కూలీలకు పని దొరకని దుస్థితి ఏర్పడిందన్నారు సంవత్సరానికి 200ల రోజుల పని దినాలు కల్పించి రోజు కూలి రూ, 600 ఇవ్వాలని మండలంలో పెండింగ్ లో ఉన్న వేతన బకాయిలు చెల్లించి జాబు కార్డు లేని పేదలందరికీ నూతన కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు భార్యాభర్తలకు పనిముట్లు ఇవ్వాలని పని ప్రదేశాల్లో తాగునీరు టెంట్ మెడికల్ కిట్టు లాంటి సౌకర్యాలు కల్పించాలన్నారు నాలుగు కిలోమీటర్ల దూరం దాటితే లోకల్ ఆటో చార్జీలు చెల్లించాలని చట్టంలో ఉందని గుర్తు చేశారు చట్టం వచ్చిన నాటి నుంచి పనిచేస్తున్న ఉపాధి సిబ్బందిని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని వేతనాలను నెలనెల చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ప్రమాదాలు జరిగితే ఉచిత వైద్యంతో పాటు పనిచేయని రోజులకు పరిహారం చెల్లిస్తూ మరణిస్తే 20 లక్షల రూపాయల నష్టపరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శ్రీను వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు అన్నపునేనిమాధవరావు ఉపాధి కూలీలు పోసనబోయిన భద్రమ్మ కనుకుంట్ల. అరుణ బొమ్మ కంటి .ఉపేంద్ర సిద్ది. వెంకమ్మ సిద్ధం.రాజ్యం .నరసమ్మ. భద్రమ్మ పోసనబోయిన. రావనరసమ్మ జానకమ్మ తదితరులు పాల్గొన్నారు

## నర్సింగ్ ధనమూర్తికి నివాళి



*హుజూర్ నగర్ టౌన్, మే 31, ప్రభాతవార్త :*

హుజుర్నగర్ పట్టణం 10 వ వార్డు కు చెంది ఇటీవల తాటి చెట్టు పై నుంచి పడి మృతి చెందిన దివంగత నర్సింగ్ ధనమూర్తి చిత్రపటానికి శనివారం పలువురు గౌడ సంఘ నాయకులు పూలమాలలు వేసి అంజలి ఘటించా రు. ఈ కార్యక్రమం లో పట్టణ గౌడ్ సొసైటీ ప్రెసిడెంట్ వల్లపు దాసు కృష్ణ గౌడ్, జై గౌడ్ సంఘం పట్టణ అధ్యక్షు లు సోమగాని నర్సింహాగౌడ్, గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు పాలకూరి బాబు గౌడ్, నర్సింగ్ సతీష్ గౌడ్ సోమగాని రామమూర్తి గౌడ్ చెనగాని సైదులు గౌడ్, బంటు నరస య్య గౌడ్, ఐల ధన మూర్తి గౌడ్, చెనగాని చంద్రశేఖర్ గౌడ్, నర్సింహా గౌడ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నర్సింగ్ ధనమూర్తి కుటుంబం ను గౌడ సొసైటీ తరపున ఆదుకుంటామని తెలిపారు.

## జూన్ 2 న అమరవీరుల దినోత్సవం విజయవంతం చేయాలి



*హుజూర్ నగర్ టౌన్, మే 31, ప్రభాత వార్త :*

ప్రజా ఉద్యమాలతో పోరాడి అసువు లు బాసిన అమరుల పోరాటాలు లేకుంటే ప్రజల ఆశయాలు నెరవేరేవి కావని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు అన్నారు. శనివారం హుజూ ర్ నగర్ సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూన్ 2న సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే అమర వీరుల దినోత్సవం తో పాటు కామ్రేడ్ దివంగత చింతల పూడి రాములు వర్ధంతి, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల ను విజయ వంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఎన్నో పోరాటాలు చేసి అమరులైన వారి త్యాగాల ను స్మరించుకుంటూ, ఉద్యమాలతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ ఆధ్వ ర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమం లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## జీలుగువిత్తనాలనువినియోగించుకోవాలి



*నేరేడుచర్ల మే 31 ప్రభాతవార్త*

రైతులు సబ్సిడీ జీలుగ విత్తనాలను వినియోగించుకోవాలని డిసిసిబి డైరెక్టర్. నేరేడుచర్ల సహకార సంఘం చైర్మన్ దొండపాటి అప్పిరెడ్డి కోరారు, శనివారంనేరేడుచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతులకు జీలుగు విత్తనాల విక్రయాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ సహకార సంఘంలో రైతులకు అందుబాటులో ఉన్నాయన్నారు, జీలుగు విత్తనములు కావలసిన రైతులు తమ ఆధార్ కార్డ్ జీరాక్స్, పోలం పట్టా పాసు పుస్తకం జీరాక్స్ కాగితాలను తీసుకోని మండల వ్యవసాయ అధికారి వద్ద పర్మిట్ నెంబర్ తీసుకొని 30 కేజీలు 2138 రూపాయల ధరతొ పొందాలన్నారు, ఈ కార్యక్రమంలో సహకార సంఘం ముఖ్య కార్యనిర్మాణ అధికారి శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు

## రైతాంగానికి అన్ని ఎరువులు అందుబాటులో ఉంచాలి



*హుజూర్ నగర్ టౌన్, మే 31, ప్రభాతవార్త :*

రైతాంగానికి అందరికీ అవసరమైన అన్ని రకాల ఎరువులు, పురుగు మందులు, జీలుగులు అందుబాటులో ఉంచాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు పల్లె వెంకటరెడ్డి అన్నారు. శనివారం మండల వ్యవసాయ అధికారి స్వర్ణకు స్థానిక రైతుల, నాయకులతో కలిసి వినతి పత్రం ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడు తూ ప్రస్తుతం రైతులకు ఇస్తున్న జీలుగుల ధరలు తగ్గించాలని కోరారు. ఖరీఫ్ సీజన్ లో రైతులకు అవసరమైన నాణ్య మైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు సబ్సిడీ కల్పిస్తూ అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పిఎసిఎస్ డైరెక్టర్స్ దుగ్గి బ్రహ్మం, దేవరం మల్లీశ్వరి, రైతు సంఘం నాయకులు దేవరం కిరణ్ రెడ్డి, బోనాల నర్సిరెడ్డి, పింగళ్ళ రవీందర్ రెడ్డి, దేవరం సతీష్ రెడ్డి ,నవీన్ రెడ్డి, దేవరం పురుషోత్తం రెడ్డి, దొంతి రెడ్డి శంబిరెడ్డి, వట్టికూటి నాగేశ్వర రావు, రేపాకుల వెంకన్న వడ్లానపు వెంకటయ్య మండల రైతులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరాలలో అంతరాయం ఏర్పడేప్రాంతాలు

*నేరేడుచర్ల మే 31 ప్రభాతవార్త*

నేరేడుచర్ల పట్టణంలో ఆదివారం పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్ కో ఇన్ చార్జిఏఈ పందిరి శ్రీనివాస్ శనివారం తెలిపారు. 33/11 కె.వి దిర్శించర్ల సబ్ స్టేషన్ పరిధిలో 11కెవి నేరేడుచర్ల టౌన్ 1 ఫీడర్ కింద నేరేడుచర్ల సెంటర్ లో ఉన్న ట్రాన్స్ ఫార్మర్కు వచ్చే 11 కె.వి లైన్ లో మరమ్మతులు చేపడు తున్నందున రామాపురం రోడ్, మున్సిపల్ ఆఫీస్ రోడ్ . గ్రంథాలయం బజార్, పోస్ట్ ఆఫీస్ రోడ్,హుజూర్ నగర్ రోడ్ లలో ఉదయం 09 00గంటల నుండి మధ్యాహ్నం 1200గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.విద్యుత్ గృహ, వ్యాపార వినియోగదారులు సహకరించాలని కోరారు.

# ఉద్యోగులందరూ అంకితభావంతో పనిచేయాలి

*తుర్కపల్లి, మే 31 ప్రభాతవార్త*

ఉద్యోగులందరూ అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో గ్రామంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి పదవి విరమణ సభను ఇన్చార్జ్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయిని సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఝాన్సీ లక్ష్మీబాయి రికార్డు అసిస్టెంట్ స్థాయి నుండి వివిధ హోదాల్లో పనిచేస్తూ ఎంపీడీవో స్థాయికి ఎదగడం అనతి కాలంలోనే మండల స్థాయి ప్రజల మన్ననలు పొందడం ఆమె అంకిత భావానికి నిదర్శనమని అన్నారు. పంచాయతీరాజ్ శాఖలో 43 సంవత్సరాలుగా పనిచేసిన ఎంపీడీవోను ఆదర్శంగా తీసుకొని



మిగతా ఎంపీడీవో, ఉద్యోగులు జిల్లా స్థాయిని అగ్రగామిలో నిలుపుటకు తమ వంతు కృషి చేయాలని అన్నారు. తుర్కపల్లి మండలం కోనాపూర్ గ్రామంలో జిల్లాలో మొదటగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ముందున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, జెడ్పి సీఈవో శోభారాణి, డి ఆర్ డి ఓ నాగిరెడ్డి, జెడ్పి డిప్యూటీ సీఈవో విష్ణువర్ధన్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి మోతిలాల్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, సీఈవో రాఘవేంద్రరావు, రిటైర్డ్ డిప్యూటీ సీఈవో భగవాన్ రెడ్డి, పంచాయతీరాజ్ మినీ స్టీరియల్ రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి ,టీజీవో రాష్ట్ర కోశాధికారి మందడి ఉపేందర్ రెడ్డి, టీజీవో జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ ప్రసాద్, ఎంపీడీవోల జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ జిల్లా ఎంపీడీవోల అధ్యక్షుడు బాలరాజు రెడ్డి, తాసిల్దార్ దేశ నాయక్, బొమ్మలరామారం ఎంపీడీవో రాజా త్రివిక్రమ్, యాదగిరిగుట్ట ఎంపీడీవో నవీన్, రాజాపేట ఎంపీడీవో నాగవేణి, డిప్యూటీ తాసిల్దార్ కల్పన, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, నాయకులు పడాల చంద్రం, రాజారాం నాయక్, డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య, ఉపాధి హామీ ఉద్యోగులు, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు

## 2న రాష్ట్ర ఆవిర్భా వేడుకలు ఘనంగా నిర్వహించాలి:సునిత



*ఆలేరు మే 31 ప్రభాతవార్త*

14 ఏళ్ల అలుపెరగని పోరాటంతో ఉద్యమ రథసారథి కేసీఆర్ సారథ్యంలో సాధించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని ఆలేరు మాజి ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆలేరు పట్టణం పాల సెంటర్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ. పార్టీ సీనియర్ నాయకులు, శ్రేణులు ప్రజలతో కలిసి అవతరణ వేడుకలు ఘనంగా నిర్వహించాలని, అన్ని గ్రామాలలో పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో జాతీయ జెండాను, పార్టీ జెండాలను ఎగురవేసి సంబరాలు జరపాలని కోరారు. అమరుల త్యాగాలు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థుల పోరాటాలు, సబ్బండ వర్గాల సమిష్ఠ కృషితోనే ఆరు దశాబ్దాల కల సాకారం అయిందని గుర్తు చేశారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ తొలి పది ఏండ్ల ప్రస్తావనం యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఆలేరు మున్సిపల్ మాజి చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, గుట్ట మండల అధ్యక్షులు కర్రే వెంకటయ్య, గుట్ట పి ఏ సీ ఎస్ చైర్మన్ ఇమ్మిడి రాంరెడ్డి, పట్టణ, మండల అధ్యక్షులు పుట్ట మల్లేష్, గంగుల శ్రీనివాస్ యాదవ్, మాజి సర్పంచ్ లు ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి,, ఏసి రెడ్డి మహేందర్ రెడ్డి, కోటగిరి పాండరి,మాజి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు, బేతి రాములు, కొలుపుల హరినాథ్, జుకంటి ఉప్పలయ్య, దయ్యాల సంపత్, ఎండీ ఫయాజ్,ఐలి కృష్ణ, సిరిగిరి సాగర్,చీమ్మి శివమల్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకోవాలి

*..ఆలేరు మే 31 ప్రభాతవార్త*



ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత, భక్తి భావం అలవర్చుకున్నప్పుడే శాంతియుత సమాజం నెలకొంటుందని మాజి ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో నిర్వహిస్తున్న దుర్గామాత, పెద్దమ్మ, నల్ల పోచమ్మ, ఎల్లమ్మ, మాతమ్మ,నాభిశిల పండుగ లో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువా తో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లోగ్రామ మాజీ సర్పంచ్ వడ్ల నవ్య శోభన్ బాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, గవ్వల నర్సింహులు, ఏ సీ రెడ్డి మహేందర్ రెడ్డి, సాగర్ బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్



*తుర్కపల్లి, మే 31 ప్రభాతవార్త*

జ్వూన్ 6వ తేదీన తుర్కపల్లి మండలం తిరుమలపూర్ గ్రామ పరిధిలో నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి బహిరంగ సభ స్థలాన్ని శనివారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా స్థలాన్ని పూర్తిగా పరిశీలించి బహిరంగ సభకు, పార్కింగ్కు, హెలిపాడ్ కోసం స్థలాలను పరిశీలించారు. ఇట్టి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, డిసిపి అక్షాన్ష్ యాదవ్ , ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, ఏసీబీ శ్రీనివాస్ నాయుడు, సిఐ శంకర్ గౌడ్, ట్రాఫిక్ సీఐ ఎలగొండ కృష్ణ, తాసిల్దార్ దేశ నాయక్, ఆర్ అండ్ బి ఈ బాల ప్రకాష్, ఎస్సై తక్యుద్దీన్, ట్రాఫిక్ ఎస్ఐ దేవేందర్, ఆర్ ఐ లు జహంగీర్, రఘు రామారావు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ వెంకటేష్, నాయకులు రాజారాం నాయక్, పాల్గొన్నారు

## క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు.

*..ఆలేరు మే 31 ప్రభాతవార్త*



క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని, క్రీడాకారులు నిరంతరం సాధన చేసి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని జిల్లా యువజన క్రీడల అధికారి ధనుంజయులు అన్నారు. శనివారం ఆలేరు పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శారజీపేట లో జిల్లా విద్యాశాఖ ఏర్పాటు చేసిన వాలీబాల్ ఉచిత వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం హాజరయ్యారు. ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు తెలంగాణ ప్రభుత్వం క్రీడాభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని గుర్తు చేశారు. క్రీడాకారులు నిరంతరం పట్టుదలతో సాధన చేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. క్రీడాకారులకు క్రీడా దుస్తులు మాజీ ఎంపీటీసీ రచ్చకవ్య రామ్ నర్సయ్య అందజేస్తానని తెలిపారు. అనంతరం బాలికలను రక్షిద్దాం, బాలికలను చదివిద్దాం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి, ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుప్పరి జ్యోతి రాజు, జిల్లా మహిళా సాధికారత అధికారి నికిత, పుష్ప, మార్కెట్ డైరెక్టర్ చిలుకు కిష్టయ్య, మాజీ సర్పంచ్ బండ పద్మా పర్వతాలు, స్కూల్ చైర్మన్ పుట్టల జ్యోతి రామ్ నరసయ్య, ఫిజికల్ డైరెక్టర్ నడసంతల మధుసూద న్, దివాకర్, రాకేష్ , ప్రణయ్, ఎలందర్, తదితరులు పాల్గొన్నారు

# యాదగిరి గుట్ట వార్త



## మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ

*రాజాపేట మే 31 ప్రభాతవార్త*



చౌక ధర దుకాణాల ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న రేషన్ బియ్యం ఒకేసారి మూడు నెలల కోటాను పంపిణీ చేస్తున్నట్లు తహసిల్దార్ ఇంద్రాకర్ అనిత తెలిపారు. శనివారం రేషన్ డీలర్లతో తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. మూడు నెలల రేషన్ కోటాను ఒకేసారి తీసుకెళ్లేందుకు లబ్ధిదారులు అందుకు అవసరమైన సంచులను రేషన్ షాపు వద్దకు తీసుకెళ్లాలని, డీలర్లు ఈ విషయాన్ని ప్రచారం చేయాలని చెప్పారు. ఒకేసారి మూడు నెలల బియ్యం పంపిణీ చేపడుతున్న విషయాన్ని రేషన్ కార్డు దారులకు వివరించాలన్నారు. ఈ సందర్భంగా దుకాణాల వద్ద ఏర్పాటు చేయాల్సిన ఫ్లెక్సీని డీలర్లకు అందజేసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జూన్ 3 నుండి భూభారతి గ్రామసభలు

*రాజాపేట మే 31 ప్రభాతవార్త*

రాజపేట మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో జూన్ 3వ తేదీ నుండి 17వ తేదీ వరకు గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద భూభారతి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ ఇంద్రాకర్ అనిత చెప్పారు. శనివారం వివరాలు చెబుతూ తహసిల్దార్ ఒక టీంకు నాయకత్వం వహిస్తారని రెండవ టీంకు నాయబ్ తహసీల్దార్ వెంకటేశ్వర రెడ్డి నాయకత్వం వహిస్తారని మొత్తం మండలంలో రెండు బృందాలుగా గ్రామసభలు కొనసాగించనున్నట్లు చెప్పారు. తహసిల్దార్ బృందంగా జూన్ 3న లక్ష్మక్క పల్లి, జూన్ 4 సోమవారం, 5వ తేదీ బూరుగుపల్లి, 9వ తేదీ జాల, 10వ తేదీ కుర్రారం, 11వ తేదీ నేమిల, 12వ, తేదీ సింగారం, 13వ, తేదీ పాముకుంట, 16వ, తేదీ బొందుగుల, 17వ, తేదీ పారుపల్లి, నాయబ్ తహసిల్దార్ బృందం జూన్ 3న కాల్వపల్లి, 4వ తేదీ బసంతాపురం, 5వ తేదీ నరసాపురం, 9వ తేదీ రఘునాథపురం, 10వ తేదీ రేణిగుంట, 11వ తేదీ బేగంపేట, 12వ, తేదీ చల్లూరు 13వ, తేదీ రాజాపేట, 16వ, తేదీ దూది వెంకటాపురం గ్రామాలలో భూభారతి గ్రామసభలు జరుగుతాయని ఆయా గ్రామాల రెవెన్యూ పరిధిలోని రైతులు సమస్యలుంటే దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

## మండలంలో 1622 రాజీవ్ యువ కిరణాలు దరఖాస్తులు

*రాజపేట, మే 31 ప్రభాతవార్త*

రాజపేట మండలంలో రాజీవ్ యువ కిరణాలు దరఖాస్తులు 1622 వచ్చినట్లు ఎంపీడీవో నాగవేణి తెలిపారు. శనివారం వివరాలు తెలుపుతూ ఈనెల రెండవ తేదీ సోమవారం ఎంపికైన లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు చెప్పారు. మొత్తం రాజాపేట మండలంలో 21 గ్రామాల నుండి, 451 దరఖాస్తులు ఎస్సీ, 75 దరఖాస్తులు ఎస్టీ, 1027 దరఖాస్తులు బిసి, 49 దరఖాస్తులు ఈబీసీ, 20 దరఖాస్తులు మైనారిటీ విభాగాల నుండి వచ్చినట్లు చెప్పారు.

## గొప్ప పరిపాలనాదక్షురాలు అహల్యాబాయి

*ఆలేరు మే 31 ప్రభాతవార్త*



లోకమాత అహల్యాబాయి గొప్ప పరిపాలనాదక్షురాలు దైవభక్తి , దేశభక్తి కలిగిన ధీర వనిత అని సామాజిక సమరసత వేదిక నల్లగొండ విభాగ కో కన్వీనర్ బండిరాజుల శంకర్ అన్నారు. అహల్యాబాయి శతాబ్ది జయంతి వేడుకలు పురస్కరించుకొని, శనివారం శ్రీ రామకృష్ణ విద్యాలయంలో ముగింపు ఉత్సవం ఘనంగా నిర్వహించారు. భర్తను, కొడుకును కోల్పోయిన తర్వాత కూడా ధైర్యం కోల్పోకుండా మామ మలహర్రావు ప్రోత్సాహంతో రాజ్యాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ పరిపాలించిన ధీమంతురాలు అహల్యా బాయి అని కొనియాడారు. విద్యార్థులకు నిర్వహించిన చిత్రలేఖనం,వ్యాసరచన , తెలుగు సంవత్సరాల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చెశారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ తరిగొప్పుల రమేష్, తోటకూరి రాజు, జూకంటి సిద్ధులు, నారగోని భీమేష్, పరమేశ్వరి, మైలబోయిన పావని, కుండే మధు, పత్తి ఆదర్శ్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## పొగాకు దూరంగా ఉండండి ఆరోగ్యంగా జీవించండి

*నూతనకల్..మే 31 ప్రభాతవార్త.*

.పొగాకు దూరంగా ఉండండి ఆరోగ్యంగా జీవించండి, మద్యపానం,ధూమపానం ఆరోగ్యానికి హానికరం అంటూ ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా తన వినూతన ప్రచారంతో శనివారం మండల కేంద్రంలోని సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై ప్రజలకు అవగాహన కల్పించారూ ప్రభుత్వ ఉపాధ్యాయుడు,సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొగాకు మీ ఆరోగ్యాన్నే కాదు మీ జీవితాన్ని కూడా కాల్చేస్తుందని, కాబట్టి పొగాకు కు దూరంగా ఉండి మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరుతూ



మద్యపానం,ధూమపానం,డ్రగ్స్ ద్వారా ప్రజలకు వ్యాపించే వ్యాధులను,కలిగే ప్రమాదాలను గురించి తెలియజేస్తూ తన ప్రచారాన్ని కొనగిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సీఐ నరసింహారావు, ఎస్సై గోపాల్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, నారాయణ మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు మన బడి

*మోతె మే 31 ప్రభాత వార్త..*




మన పిల్లలను మన ఊరి బడి లో చేర్పిద్దామని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమయ్య అన్నారు.ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదు పెంచుటకై తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా కమిటీ ప్రచార జాతాను మండలంలో మోతె, సిరికొండ, రావిపహాడ్ గ్రామాలలో చేయడం జరిగింది. ఈ సంధర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్. సోమయ్య గారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేట్ విద్యా వ్యాపారం విచ్చలవిడిగా సాగి, తల్లిదండ్రుల ఆకాంక్షలు సొమ్ము చేసుకుంటున్నారని సంపాదనలో సగానికి పైగా పిల్లల చదువుల కోసమే ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని,ఊరి బడిని గాలికొదిలేసి ప్రజలందరికీ నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యతను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయి. తల్లితండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రాథమిక పాఠశాలల్లో నర్సరీ, కేజీ తరగతులు ప్రాభించకుండా తాత్సారం చేస్తున్నారని,ప్రభుత్వ బడి మూత బడితే సమాజానికి చాలా నష్టం. గ్రామ ప్రజలు మీ పిల్లలను మన గ్రామ ప్రభుత్వ బడిలోనే చేర్పించి మన గ్రామ బడిని కాపాడుకోవాలని, మన పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పించి బడికి అవసరమైన వసతులు కల్పనను ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తే తప్పనిసరిగా బడి నిలబడుతుంది. పిల్లలకు నాణ్యమైన విద్య ఉచితంగా అందుతుంది. తల్లిదండ్రులకు ఫీజుల భారం తగ్గుతుందని. కనుక తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాటశాలల్లో చేప్పించాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి జి. వెంకటయ్య, జిల్లా కార్యదర్శులు బి. ఆడమ్, రమేష్, వి. రమేశ్, డి. లాలు, పూర్వ జిల్లా కార్యదర్శి వీరారెడ్డి, జిల్లా సాంస్కృతిక కమిటీ కన్వీనర్ బి. ఆడమ్, మోతె మండల అధ్యక్షులు ఏలే శీనయ్య, మండల ప్రధాన కార్యదర్శి డి. నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భూ తగాదాలు చట్టపరంగా పరిష్కరించుకోవాలి

*తుంగతుర్తి . మే 31. ప్రభాత వార్త..*

తగాదాలు ఉంటే చట్టపరంగా పరిష్కరించుకోవాలనీ సిఐ నరసింహారావు ఎస్ఐ రుద్రక్రాంతి కుమార్ శనివారం పోలీస్ స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ ఎవరైనా చట్ట విరుద్ధంగా భూముల గురించి పంచాయతీ పెట్టుకున్న చట్టాన్ని ఉల్లంఘించి దాడులు చేసుకున్న శాంతిభద్రతలకు విగాథ కలిగిస్తే ఎలాంటి వారి కైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇటీవల గోట్టిపర్తి గ్రామ శివారులో గల సర్వేనెంబర్ 271 లో ఉన్న 1 1/2భూమికి సంబంధించి బానోతు బాలు బానోతు వెంకట్రాం కుటుంబాల మధ్య భూ తగాధ ఉంది. గత నెల 27న బానోతు బాలు అతని కుమారుడు ప్రతాప్ భూమిపైకి తమ భూమి అని కూలి వారిని తీసుకుని వెళ్లి భూమిలో కడీలు పాతు తుండగా బానోతు వెంకట్రాం అతని తమ్ముడు భానోతు శంకర్ భార్య శాంతమ్మ కొడుకు నరేష్లు వెళ్లి ఈ భూమి మాది ఇందులో మీరెందుకు కడీలు పాదుతున్నారని పరస్పరం దాడికి పాల్పడినారు దీంతో బాధితులు బానోతు బాలు ఫిర్యాదు మేరకు బానోత్ వెంకట్రాం,బానోత్ శంకర్ ,బానోతు శాంతమ్మ, భానోత్ నరేష్ ల పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. మండల పరిధిలోని గ్రామ శివారులో లకావత్ రమ్మ ఆమె భర్త తన ఇద్దరు కూతుర్ల మధ్య భూ వివాదంలో ఘర్షణ జరిగింది ఈ ఈ ఘర్షణలో రామకు ఆమె అక్క వీరమ్మకు గాయాలయ్యాయి. ఈ విషయంలో రామ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా నేరస్తులపై కేసు నమోదు చేసి శనివారం నేరస్తులయిన బానోతు హరి సింగ్ , బానోతు బీకు ,వాంకుడోత్ అమన్ కుమార్ లను అరెస్టు చేసి తుంగతుర్తి న్యాయమూర్తి ముందు హాజరు పరిచారు. నేరస్తులకు రిమాండ్ విధించగా సూర్యాపేట సబ్ జైల్ కు పంపినట్లు తెలిపారు

## మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే కేసులు తప్పవు

*సూర్యాపేట టౌన్, మే31, ప్రభాతవార్త:*

రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్సై సాయిరాం తెలిపారు. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు... ఈరోజు సూర్యాపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మైనర్ల డ్రైవింగ్ , సెల్ఫోన్ డ్రైవింగ్ , రాంగ్ రూట్, త్రీబుల్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన మైనర్ల తల్లిదండ్రులకు, వాహన చోదకులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... వారం రోజులుగా మైనర్ల డ్రైవింగ్ , సెల్ఫోన్ డ్రైవింగ్ , రాంగ్ రూట్ త్రీబుల్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా వాహనాలు నడుపుతూ పట్టుబడిన మైనర్లకు, వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించామని చెప్పారు.సెల్ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయడం, హెల్మెట్, కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటించకపోవడం వంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు మైనర్లకు వాహనాలు ఇస్తే మైనర్లతో పాటు వాహన యజమానులు, మైనర్ల తల్లిదండ్రులపై కేసులు తప్పవని , ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని కోరారు. రోడ్డు భద్రత అందరి భాధ్యతన్నారు. సమావేశంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.



## డ్రగ్స్ నిర్మూలన సామాజికబాధ్యత

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

జిల్లా పోలీసు కార్యాలయం లో శనివారము జరిగిన కార్యక్రమంలో డ్రగ్స్ నిర్మూలనకు సంబంధించి అవగాహన పోస్టర్ ను జిల్లా ఎస్పి నరసింహ అవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సమాజంలో డ్రగ్స్, గంజాయి అనేవి వినాశకాలు, ఇవి యువత జీవితాలను నాశనం చేస్తున్నాయి అన్నారు. సమాజం నుండి వీటిని నిర్మూలించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, సూర్యాపేట డివిజన్ డి.ఎస్.పి ప్రసన్న కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, ఐటీ కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యమ నేత మందుల సామేలుకు మంత్రి పదవి ఇవ్వాలి

### కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బంటు బద్రి

*నూతనకల్.. మే 31 ప్రభాతవార్త..*



ఉద్యమ నేత అత్యంత ప్రజాదారణ కలిగిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలుకు మంత్రి పదవి ఇవ్వాలని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బంటు బద్రి ప్రభుత్వాన్ని కోరారు శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిచిన సంవత్సరం కాలం లో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాడని ప్రజాదారణ కలిగిన ప్రజానాయకుడు మందుల సామేలుకు మంత్రి పదవి ఇచ్చి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు ఈ కార్యక్రమంలో దేవరకొండ సాయి సురిగి రమేష్ వీరబోయిన గంగాధర్ ఉప్పుల విజేందర్ సూరి పవన్ ఉప్పుల ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు

## రైతులు రెవిన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

*మోతె.. మే 31 ప్రభాతవార్త.*



.భూ భారతి చట్టం (2025) అమలులో భాగంగా,జూన్ 3వ తేదీ నుంచి 13 తేది వరకు మోతె మండలంలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వ హించడం జరుగుతుందని తహశీల్దార్ వెంకన్న శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ యజవ ానులు, రైతులు తమ భూమి రికార్డుల యందు ఏమైనా తప్పులు ఉన్నా, లేదా అర్హత ఉండి రెవెన్యూ రికార్డుల యందు పేర్లు నమోదు కాకపోయినా, మరి ఇతర భూ సమస్యలు ఉన్నా 3వ తేదీ నుంచి నిర్వహించే రెవెన్యూ సదస్సుల్లో రైతులు సమస్యల పరిష్కారం కోసం మీ గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు చేసుకుంటే పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# పొగాకు రహిత సమాజ స్థాపన కోసం పాటుపడాలి

## చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జీ మహంతి వైష్ణవి

*చౌటుప్పల్, మే 31 ప్రభాతవార్త*

పొగాకు రహిత సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని చౌటుప్పల్ జూనియర్ కోర్టు సివిల్ జడ్జీ మహంతి వైష్ణవి పేర్కొన్నారు. చౌటుప్పల్ మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక మున్సిపల్ కమిటీ కార్యాలయ సమీపంలో ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవ వేడులను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. పొగాకును మనుషులు వాడటం వల్ల అందులో ఉండే నికోటిన్ అనే పదార్థం ఉంటుందని, దీని మూలంగా గుండె, శ్వాస సంబంధిత వ్యాధులతో పాటు క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందన్నారు. దీంతో అకల మరణాలు సంభవించే ప్రమాదం పొంచి ఉన్న దృష్ట్యా పొగాకు వాడకూదన్నారు. దీంతో జరగరాని ప్రమాదాలకు గురైనచో ఆ కుటుంబాలు చిన్నాభిన్నం అయ్యే ప్రమాదం ఉందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేయడం వల్ల చేసిన వారి కంటే చుట్టు పక్కల ఉన్న వారికి అనారోగ్య సమ్యలు అదికమౌతాయన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేయడం నేరమన్నారు. ఈ కార్యక్రమంలో బార్




అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్‌రెడిడ, కోశాధికారి జెల్లా రమేష్, కార్యవర్గ సభ్యులు ఎండి.ఖయ్యూంపాషా, పూర్వ అధ్యక్షులు ఎలమోని శ్రీనివాస్, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, తాడూరి పరమేష్, గంగదేవి రవీందర్, మున్సిపల్ మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, ఎస్ఐ నర్సిరెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి అవకావాలను మెరుగుపర్చుకోవాలి

*చౌటుప్పల్, మే 31 ప్రభాతవార్త*



యువత స్వయం ఉపాది అవకాశాలను మెరుగపర్చుకుని ఆర్థిక ప్రగతి సాధించాలని రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, కాంగ్రెస్ పార్టీ నియోజవకర్గ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజుగౌడ్‌లు అన్నారు. వలిగొండ క్రాస్ రోడ్డు సమీపంలో సర్వీసు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన తాటిబెల్లిం టీ స్టాల్‌ను వారు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాతడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూసి సమయాన్ని వృదా చేయకుండా స్థానిక వనరులను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థిక స్వాలంభన సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. షాపు నిర్వాహకులు మొగుదాల రాకేష్‌గౌడ్, పాలకుర్ల గణేష్ గౌడ్, ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, మాజీ కౌన్సిలర్లు సందగళ్ల విజయ సతీష్‌గౌడ్, గోపగోని లక్ష్మణ్‌గౌడ్, పోలోజు శ్రీధర్‌బాబు, బిజెపి రాష్ట్ర నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, అన్నెమోని గోవిందరాజు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, పట్టణ అధ్యక్షులు సుర్వి నర్సింహా, సీనియర్ నాయకులు మొగుదాల రమేష్‌గౌడ్, బత్తుల విప్లవ్‌కుమార్, వీరమల్ల సత్తయ్యగౌడ్, చింతల ప్రభాకర్‌రెడ్డి, మాదగోని శేఖర్, పిల్లలమర్రి యాదగిరి, దూడల అశోక్ తదితరులున్నారు.

## సాయిద దళాలకు మద్దతుగా తీరం గా యాత్ర

*గుండాల, మే 31 ప్రభాతవార్త :*

ఆపరేషన్ సింధూర్ దిగ్విజయ యాత్ర ను నిర్వహించిన భారత సాయుధ దళాల కు మద్దతుగా తిరంగా యాత్రను గోశాల నిర్వాకులు జాతీయ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్ లో జరిగిన తీవ్రవాదుల దుశ్చర్యపై భారత ప్రభుత్వం సిందూరితో దిగ్విజయంగా ముగించుకున్న సందర్భంగా ఎంతోమంది పోరాడి తమ ప్రాణాలను దేశం కోసం అర్పించారని , వారి రుణాన్ని భారత ప్రజలు ఎప్పుడు మర్చిపోరన్నారు. అమరవీరులకు జోహార్లు తెలుపుతూ వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకోవాలని అన్నారు .ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి బస్టాండ్ హై స్కూల్ వయాసాయిబాబా గుడి వరకు ర్యాలీ నిర్వహించారు. అమరవీలకు జోహార్లు అంటూ కార్యక్రమంలో దేశభక్తిని చాటుకున్నారు .ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నరసయ్య గుప్త,బిజెపి మండల అధ్యక్షుడు విజయ్ భాస్కర్ రెడ్డి ,5వివాకర్ రెడ్డి, జె. కృష్ణ శ్రీనివాస్ శర్మ, ఆవుల సాయి తేజ, బుక్క చంద్రశేఖర్, అవినాష్ రెడ్డి రమేష్ అంబదాసు చేడ నాగయ్య, శ్రీనివాస్, సతీష్, వెంపటి సురేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధులను అరికట్టాలి

### మండల ప్రత్యేక అధికారి జయశ్రీ

*సంస్థాన్‌నారాయణపురం, మే 31 ప్రభాతవార్త*



రానున్న వర్షాకాలంలో సీజనల్ వ్యాధులను అరికట్టడం కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలని మండల ప్రత్యేక అధికారి బి.జయశ్రీ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సీజనల్ వ్యాధుల అరికట్టడం కోసం ప్రభుత్వ వైద్యులు, సూపర్‌వైజర్లు, ఎఎన్ఎంలు, పంచాయతీ కార్యదర్శులతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులు, భారీ వర్షాలు కురిస్తే తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై వివరించారు. అదే విధంగా రెవిన్యూ గ్రామ సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ సమావేశంలో తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడిఓ, ఎంపిఓ, సూపర్‌వైజర్లు, ఎఎన్ఎంలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

## యోగా చేయటం వల్ల కోపం అదుపులో ఉంటుంది

*మేళ్లచెరువు మే 31 ప్రభాతవార్త*

మండలంలోని రామాపురం గ్రామంలో శనివారం జరిగిన యోగా శిక్షణ సదస్సులో యోగా మాస్టర్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ యోగా సాధన చేయడం వలన కోపము పూర్తి స్థాయిలో అదుపులో ఉంటుందని, మానసిక ఒత్తిడి తగ్గిపోతుందని, ప్రాణాయామం, వివిధ రకాల యోగాల ద్వారా అనారోగ్యాలన్నీ తొలగిపోయి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని అన్నారు. ప్రాణాయామం గురించి, యోగాలోని వివిధ రకాల పద్ధతుల గురించి సుదీర్ఘంగా వివరించారు. ఈ కార్యక్రమాలలోడీపీఎం లక్ష్మి,నాగేశ్వరరావుతోపాటు అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.






## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*మేళ్లచెరువు మే 31 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో శనివారం పుర వీధుల పరిశుభ్రత, క్లోరినేషన్, శానిటేషన్ కార్యక్రమాలను, నర్సరీలను, పల్లె ప్రకృతి వనములను ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమవుతున న్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాల ని, ముఖ్యంగా పురవీధులు, మురికి కాలువల పరిశుభ్రత, గ్రామ పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. దోమలను పూర్తిస్థాయిలో నివారించాలని అన్నారు. ప్రతి శు క్రవారం డ్రై డే పాటించాలని, నీరు నిల్వ ఉండే ప్రదేశాలను పరిశీలించి శుభ్రం చేయాలని, త్రాగునీటి మూలాల పరిశుభ్రత, నీళ్లట్యాంక్‌ల పరిశుభ్ర త, క్లోరినేషన్, శానిటేషన్ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. ప్రజలు అనారోగ్యముల బారిన పడకుండా వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అన్ని శాఖల సిబ్బం ది ప్రతినిత్యం జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఎంపివో మహ్మద్ అబ్దుల్ ఫరీద్‌తోపాటు గ్రామపంచాయితీ సిబ్బంది, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## తప్పుడు కథనాలు వ్రాసిన డిజిటల్ పత్రికపై పోలీసులకు ఫిర్యాదు

*చౌటుప్పల్, మే 31 ప్రభాతవార్త*



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సిఎం రేవంత్‌రెడ్డిని దూషించినట్లు అసత్య, కల్పిత కథనాలు వ్రాసిన తెలంగాణ స్ట్రైబ్ డిజిటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. ప్రజలను, సమాజాన్ని తప్పుదారి పట్టించేలా తప్పుడు కథనాలను వ్రాయడం సరికాదని, అసలు సిఎం ఏర్పాటు చేసిన సమావేశానికి మంత్రి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిలు మా.జరు కాలేదన్నారు. వెంటనే తెలంగాణ స్ట్రైబ్ డిజిటల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహా, బొబ్బిళ్ల మురళి, బొంగు జంగయ్యగౌడ్, బాబా ఫరీష్, బొడిగె బాలక్రిష్ణగౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కంచరకుంట్ల రాంరెడ్డి, పాక చిరంజీవి తదితరులున్నారు.

## టిజేఎఫ్ రజతోత్సవ సభకు తరలి వెళ్ళిన జర్నలిస్టులు

*ఆత్మకూరు (ఎం) మే 31 ప్రభాతవార్త:*



హైదరాబాదులోని జలవిహార్ లో జరిగిన తెలంగాణ జర్నలిస్టు ఫోరం 25 సంవత్సరాల వేడుకలలో భాగంగా నిర్వహించిన సభకు శనివారం ఆత్మకూరు (ఎం) మండల జర్నలిస్టులు తరలివెళ్లారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ( హెచ్143) మండల అధ్యక్షుడు ఎలిమినేటి నగేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు రేగోటీ పాండు రంగం, చెరుకు మల్లేష్, లోడీ భాస్కర్, కడిగళ్ళ వెంకటేష్,మల్లం నవీన్, గాడిపల్లి ఉదయ్ కుమార్,మామిడి ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ కు తరలి వెళ్లిన ఎమ్మార్పీఎస్ నాయకులు

మద్దిరాల/ మే 31:ప్రభాత వార్త:



మండల కేంద్రం నుండి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ కి ఘనంగా స్వాగతం పలికేందుకు వరంగల్ తరలి వెళ్లిన ఎమ్మార్పీఎస్ మండల నాయకులు. ఈ సందర్భంగా సూర్యాపేట ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్వాయి పరశురాములు మాదిగ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించుట కోసం అలుపెరగకుండా జాతి బిడ్డల భవిష్యత్తు కోసం నిరంతరం మెడలో నల్ల కండువా తో మాదిగ అనే నినాదంతో జాతిని చైతన్యం చేస్తూ అంటరాని వారిగా అవమానపరుస్తూ వెలివేయబడ్డ జాతిని ముందు వరుసలో ఉంచిన మహనీయుడు మంద కృష్ణ మాదిగ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా పద్మశ్రీ అవార్డును అందుకొని తొలిసారిగా తన సొంత గడ్డపై వరంగల్ జిల్లాకు విచ్చేయుచున్న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగకి స్వాగతం పలికేందుకు ఎం ఆర్ పి ఎస్ మద్దిరాల మండల ఇన్చార్జి కొడిశాల లింగయ్య మాదిగ,నూతనకల్ మండల అధ్యక్షులు గంగాధరి లక్ష్మీకాంత్ మాదిగ,నూతనకల్ మండల కోశాధికారి మాదాసు దయాకర్ మాదిగ, ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు పాల్వాయి పరశురాములు మాదిగ, గంగాధరి పరశురాములు మాదిగ పాల్గొన్నారు.

## ఘనంగా లైన్ మెన్ సోమేశ్వరరావు



## పదవి విరమణ కార్యక్రమం

సూర్యాపేట టౌన్, మే 31, ప్రభాతవార్త:

సూర్యాపేట : విధి నిర్వహణలో అందించిన సేవలతోనే ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని సూర్యాపేట టౌన్ వన్ ఏఈ సురేష్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ విద్యుత్ కార్యాలయ ఆవరణలో టీజీఎస్ పిడిసిఎల్ లో వివిధ హోదాలలో పని చేసిన సూర్యాపేట టౌన్ వన్ లైన్ మెన్ చింతల సోమేశ్వర రావు పదవి విరమణ సన్మాన కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతల సోమేశ్వర రావు తన విధి నిర్వహణలో నిబద్ధతతో పని చేసి ప్రత్యేక గుర్తింపును పొందారని అన్నారు.ఇచ్చిన పనిని పూర్తి చేయడంలో ముందుంటారని అన్నారు.అనంతరం సోమేశ్వరరావు మమత దంపతులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 1104 విద్యుత్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు నేతకాని వెంకన్న, నాయకులు వెంకటనారాయణ, భూక్య శ్రీను, వల్లపు రమేష్ , తోట్ల వెంకన్న , చింతల సాయి రిషిత, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని టాస్క్ ఫోర్స్ అధికారులు పేర్కొన్నారు. ఇల్లంతకుంట మండల కేంద్రముతో పాటు పొత్తూరు గ్రామములో ఉన్న విత్తన విక్రయ దుకాణాలను శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు.దుకాణాలలో ఉన్న విత్తనాలను పరిశీలించారు.నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బోయినిపెల్లి, ఇల్లంతకుంట మండలాల వ్యవసాయ అధికారులు ప్రణీత,సురేష్ రెడ్డి, ఏ ఎస్ ఐ ఫసియొద్దీన్, కానిస్టేబుల్ మహేష్ పాల్గొన్నారు.

## శాసనమండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి చే జెండా ఆవిష్కరణ

భువనగిరి, మే 31 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావోత్సవం సందర్భంగా జూన్ 2వ తేదీన యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వ హించే వేడుకలకు ముఖ్య అతిథిగా శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరు కానున్నరని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఒక ప్రకటన లో తెలిపారు.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారనీ తెలిపారు. 2వ తేదీ ఉదయం కలెక్టరేట్ లో జాతీయ పతాకాన్ని గుత్తా సుఖేందర్ రెడ్డి ఆవిష్కరించి, పోలీస్ గౌరవ వందనం స్వీక రించనున్నారు. అనంతరం జిల్లా ప్రగతి నివేదికపై ప్రసంగించనున్నారు.

## దారిని కమ్మేసిన కంపచెట్లను తొలగించాలి

మాడుగులపల్లి, మే 31ప్రభాతవార్త



మండలంలోని, పాముల పాడు గ్రామం నుంచి కొప్పోలు, భీమవరం వెళ్లే దారిలో, నల్లచెరువు కట్టపై దారికి ఇరువైపులా ఉన్న కంప చెట్లను తొలగించాలని, వ్యవసాయ పనుల నిమిత్తం పొలాలకు వెళ్లే దారి ఇలా.. కంప తో నిండి, ఎదురుగా వచ్చే వాహనాలు కనపడక ప్రమాదాలుజరుగుతున్నాయని, అధికారులు స్పందించి దారి వెంట ఉన్న కంప చెట్లను, ఉపాధి హామీ పనిలో పెట్టయినా.. దారిలోని గుంటల ను పూడ్చి, కంప చెట్లను తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## గంభీరావుపేటలో రాములోరి వాహనసేవ

గంభీరావుపేట, ప్రభాతవార్త

:గంభీరావుపేట మండల కేంద్రంలో శ్రీ సీతారామచంద్రస్వామి వాహన సేవ శనివారం ఘనంగా జరిగింది. యాసంగి కోతల సమయంలో అకాల వర్షాలు కురియకుండా ప్రతి ఏడాది మాదిరిగా రామాలయంలో ముడుపు వేశారు. ఆలయంలోని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేసిన ముడుపును విప్పారు. అనంతరం స్వామివారిని వాహన సేవ పై పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. పెద్ద ఎత్తున రైతులు భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారి వాహన సేవలో పాల్గొని దర్శించుకున్నారు.

## బ్యాంకు ఉద్యోగికి ఘన సన్మానం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకు లో అసిస్టెంట్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న రాజు బదిలీపై వెళ్తున్న సందర్భంగా యూనియన్ బ్యాంక్ మేనేజర్ సంజీవ్ కుమార్, సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం రోజున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి కొడిమ్యాల మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకులో అసిస్టెంట్ మేనేజర్ గా తన అమూల్యమైన సేవలను నిర్వహిస్తూ బ్యాంకు ఖాతాదారుల మన్ననలు పొందాడని ప్రతి సమస్య, ప్రతి విషయంలో సహనం పాటిస్తూ తన విధులను నిష్పక్షపాతంగా నిర్వహించారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి హాజరైన మల్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి మాట్లాడుతూ కొడిమ్యాల మండల కేంద్రంలో అసిస్టెంట్ మేనేజర్ రాజు తన విధిలో భాగంగా చేసిన సేవలు అమోఘమని మునుముందు కూడా బదిలీపై వెళ్లే ప్రాంతాలలో వినియోగదారులకు తమ సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, యూనియన్ బ్యాంక్ అప్రైజర్ ముమ్మడి స్వామి, బ్యాంకు సిబ్బంది, బ్యాంకు వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కవ్వంపల్లికి మంత్రి పదవి కేటాయించాలి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ కు మంత్రి వర్గములో స్థానం కల్పించాలని జిల్లా అధికార ప్రతినిధి వెంకట్ ఒక ప్రకటనలో శనివారం కోరారు. కరీంనగర్ జిల్లా నుండి మాదిగ సామాజిక వర్గమైన కవ్వంపెల్లి ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు నియోజక వర్గములో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సూచించారు. కష్టకాలములో కూడా పార్టీని ముందుకు నడిపించిన ఎమ్మెల్యే కు ప్రజల మద్దతు ఎప్పుడు ఉంటుందని తెలిపారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న ఎమ్మెల్యే ఎల్లప్పుడూ ప్రజల పక్ష పాతిగానే ఉంటారని కొనియాడారు.త్వరలో జరిగే మంత్రి వర్గ విస్తరణలో స్థానం కల్పించాలని వెంకట్ ప్రభుత్వాన్ని కోరారు.

## ఎమ్మెల్యే కవ్వంపల్లికి మంత్రి పదవి కేటాయించాలి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ కు మంత్రి వర్గములో స్థానం కల్పించాలని జిల్లా అధికార ప్రతినిధి వెంకట్ ఒక ప్రకటనలో శనివారం కోరారు. కరీంనగర్ జిల్లా నుండి మాదిగ సామాజిక వర్గమైన కవ్వంపెల్లి ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు నియోజక వర్గములో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సూచించారు. కష్టకాలములో కూడా పార్టీని ముందుకు నడిపించిన ఎమ్మెల్యే కు ప్రజల మద్దతు ఎప్పుడు ఉంటుందని తెలిపారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న ఎమ్మెల్యే ఎల్లప్పుడూ ప్రజల పక్ష పాతిగానే ఉంటారని కొనియాడారు.త్వరలో జరిగే మంత్రి వర్గ విస్తరణలో స్థానం కల్పించాలని వెంకట్ ప్రభుత్వాన్ని కోరారు.

# కేంద్ర సహాయ మంత్రిని కలిసిన నాయకులు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి ఎంపీ బండి సంజయ్ కుమార్ ను బిజెపి నాయకులు శనివారం కలిశారు. కరీంనగర్ లోని క్యాంపు కార్యాలయంలో కలిసి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుణ్ణి కోరుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు బత్తిని స్వామి, గుంటి మహేష్,చిమ్మనగొట్లు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నీడ నిచ్చే చెట్లు కాలిపోతే మాకేంటి

వీర్నపల్లి ప్రభాత వార్త:

వీర్నపల్లి మండల ఫారెస్ట్ ఆఫీస్ లకు వంద గజాల దూరంలో సుమారు 100 సంవత్సరాల ఇప్ప చెట్టుకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టగా కాలిపోతున్న పట్టించు కోకుండా చోద్యం చూస్తున్న ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది రెండు రోజులుగా చెట్టు కాలిపోతున్న పట్టించు కుకొని ఫారెస్ట్ అధికారులు అడవిని ఎలా కాపాడుతారని ఇదేనా అడవుల సంరక్షణ,అడవుల రక్షణ అని ప్రజలు అంటున్నారు

## మద్యానికి బానిసై యువకుడు ఆత్మహత్య..

మానకొండూర్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని కొండపలకల గ్రామానికి చెందిన కుక్క (40) అనే యువకుడు మద్యానికి బానిసై ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు శనివారం తెలిపారు. మానకొండూర్ సిఐ సంజీవ్ తెలిపిన వివరాల ప్రకారం.. కొండపలకల గ్రామానికి చెందిన కుక్క రమేష్ గత కొంతకాలంగా మద్యానికి బానిసై ఏలాంటి పనులు చేయడం లేదని రమేష్ మద్యం కు పూర్తిగా బానిసైనాడు. భార్య కుక్క లత గదిలోకి వెళ్లి చూడగా రమేష్ ఇంట్లోని దూలానికి చీరతో ఉరివేసుకొని కనిపించాడు వెంటనే కిందకు దించి చూడగా అప్పటికే మృతి చెందాడు. సమాచారం మేరకు స్థానిక పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతుడి భార్య లత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతుడికి కుమారుడు ఉన్నాడు. మృతుడు రమేష్ మద్యానికి బానిసై మృతి చెందడంతో కుటుంబం రోడ్డున పడింది. కుటుంబ సభ్యుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి.

# అవతరణ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు సిద్ధం చేయాలి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరంలో శనివారం జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవన ఆవరణలో నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా వివిధ శాఖలు ప్రదర్శన స్టాళ్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. అమర వీరుల స్తూపం వద్ద, సభాస్థలి వేదిక ను పూలతో అందంగా అలంకరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సభావేదిక, సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలీసు గౌరవ వందనంతోపాటు వేడుకలలో పోలీసు బందో బస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. పాఠశాలల విద్యార్థులతో




సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డిఈఓ ఆశోక్ కు సూచించారు. వేడుకల ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాట్లపై అధికారులతో కలిసి పరిశీలించారు. స్టేజి స్టాల్స్ ఏర్పాట్లకు కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు కార్యాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ వి అప్పారావు, ఏ ఆర్ డి ఎస్ పి నరసింహ చారి ఎస్సీ కార్పొరేషన్ ఎడి శ్రీనివాస్ నాయక్ మైనార్టీ అభివృద్ధి అధికారి జగదీశ్ రెడ్డి డి టి డి ఓ శంకర్ కార్యాలయ సుదర్శన్ రెడ్డి డిప్యూటీ సీఈవో శిరీష బీడబ్ల్యువో నరసింహారావు మిషన్ భగీరథ ఇంజనీర్లు అరుణాకర్ రెడ్డి శ్రీనివాస్ రాజశేఖర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు డిపిఓ యాదయ్య వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతులు వైవిధ్య పంటలు సాగు చేయలి

*మోతె.. మే 31 ప్రభాత వార్త..*



రైతులు ఏక పంట విధానానికి స్వస్తి పలికి వైవిధ్య పంటలను సాగు చేయాలని భారత జాతీయ వరి పరిశోధన సంస్థ, ప్రధాన శాస్త్రవేత్త, డా.బి.శ్రీదేవి సూచించారు. మండలంలోని అన్నారిగూడెం గ్రామం లో శనివారం వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం ను కెవికె, గడ్డిపల్లి శాస్త్రవేత్తలు నిర్వహించి రైతులకు పంటల సాగు, డ్రోన్ ద్వారా స్ప్రేయింగ్ పద్ధతులను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటల సాగులో రైతులు అనువైన విత్తనాలనుఎంపిక చేసుకోవాలన్నారు. అనంతరం భూసార పరీక్షల ఫలితాల పత్రాలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కెవికె, గడ్డిపల్లి శాస్త్రవేత్త సీ.హెచ్.నరేష్, మండల వ్యవసాయ అధికారి అరుణ, ఏఈవో ఉషా, ఆయిల్ పామ్ ఇంచార్జి శ్రీను,డీ ఎస్ ఆర్ వరి సాగు ఇంచార్జి డా.కవి రాజు,రైతులు పాల్గొన్నారు.

# తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులను సాధించాలి

*మేళ్లచెరువు మే 31 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో గల రైతు వేదికలో శనివారం వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా పంటల సస్యరక్షణ, పంటల దిగుబడిపైరైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో కెవికె గడ్డిపల్లి శాస్ర్త వేత్త కిరణ్, భారత వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త డాక్టర్ మానస మాట్లాడుతూ రైతులంతా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులను సాధించాలని, ఆధునిక సాగు పద్ధతులను పాటించాలని, వ్యవసాయంలో యాంత్రీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంబించి అధిక దిగుబడి పొందాలని అన్నారు. ప్రతి రైతు తమ తమ భూములకు భూసార పరీక్షలు నిర్వహించి సరైన మోతాదులో ఎరువులు, పురుగు మందులు వాడాలని, జీలుగు, పిల్లి పెసర, జనుములు భూములలో పెంచి కలియదున్నాలని, చెరువుల మట్టిని భూముల్లో చల్లాలని, పశువులు, గొర్రెలు,మేకల ఎరువులను భూములకు ఉపయోగించాలని దీనివల్ల భూసాంద్రత పెరుగుతుందని, ఎరువులు, పురుగు మందులవాడకం తగ్గుతుందని, అధిక దిగుబడులు వ స్తాయని అన్నారు. సేంద్రీయ వ్యవసాయం, సమర్ధ నీటివనరుల ఉపయోగం, గ్రిప్ ఇరిగేషన్, చిరుధాన్యాల ప్రాముఖ్యత, పెరటితోటలు, పుట్టగొడుగుల పెంపకం, పండ్ల



తోటలు, కూరగాయలసాగు, పంటల మార్పిడి విధానం గురించి పచ్చిరొట్ట, ఎరువుల మట్టి, భూసాంద్రత, పశువుల ఎరువుల గురించి, చీడ పీడల నివారణ గురించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులను సాదించే అనేక వివరాల గురించి సుదీర్ఘంగా వివరించారు. ఈ సదస్సులో మండల వ్యవసాయాధికారి జాకోత్ పద్మ,నరేష్,గజ్జల కొండారెడ్డి,సాయిరెడ్డి,అధిక సంఖ్యలో రైతులు

# అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాం

*తిపురారం. ప్రభాతవార్త:*



ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్ర భుత్వ ం పేదల సంక్షేమం అభివ ృద్దే ధ్యేయంగా ప ని చేస్తుందని, ఎన్నికలు ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుం దూరు జయవీర్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక రైతు వేదికలో 86 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి ్మ, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి, మండల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి, ధనావత్ భాస్కర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నాయకులు నరేందర్, అనంతరెడ్డి, అమరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అంబటి సోమయ్య, ఎంఆర్ఐ గుండెబోయిన సైదులు యాదవ్, స్థానిక పంచాయతీ కార్యదర్శి కోడి రెక్కరాజేందర్, సిబ్బంది కోడి రెక్క సంపత్, రమేష్ తదితరులున్నారు.

# జూన్ 3 నుండి 20 వరకు జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త మే 31*

జూన్ 3 నుండి 20 వరకు జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం ఆమె ఉదయాదిత్య భవన్లో తహసీల్దార్లు , సర్వేయర్లు,సీనియర్ ,జూనియర్ అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు తో రెవెన్యూ సదస్సుల నిర్వహణ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు . రెవెన్యూ సేవలను సరళతరం చేయడం, ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు గాను ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నదని, అంతేకాక రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టం2025 ను పకడ్బందీగా అమలు చేసేందుకు ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించే వివరాలను ముందుగానే ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం చేయాలని, ఆయా గ్రామాలలో నిర్వహించే సదస్సులకు ఒక రోజు ముందే టాం,టాం ద్వారా ప్రచారం కల్పించాలని, అంతేకాక ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా, వాట్సాప్ ల ద్వారా ప్రచారం చేయాలన్నారు. రెవెన్యూ సదస్సులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించాలని, ప్రతిరోజు సాయంత్రం ఆర్డీవో కార్యాలయంలో ఆ రోజు వచ్చిన దరఖాస్తులపై చర్చించాలని తెలిపారు. దరఖాస్తుల డేటా కోసం ప్రత్యేకంగా డేటా ఎంట్రీ ఆపరేటర్ ను నియమించాలన్నారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణకు గాను ప్రతి మండలంలో రెండు బృందాలుగా ఏర్పడి ఒక బృందానికి తహసిల్దార్,మరో బృందానికి నాయబ్ తహసీల్దార్ నాయకత్వం వహించాలని, బృందంలో ఆర్ ఐ, సర్వేయర్, సీనియర్,జూనియర్ అసిస్టెంట్ ,డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉండేలా చూడాలన్నారు . రెవెన్యూసదస్సులు నిర్వహించే చోట టెంటు, కుర్చీలు, ఫ్లెక్సీ బ్యానర్ లు ,హెల్ప్ డెస్క్ లు ,దరఖాస్తులు స్వీకరించేందుకు దరఖాస్తుల స్వీకరణ కేంద్రం , సరిపోయినన్ని ప్రింటు దరఖాస్తులు ,భూములకు సంబంధించిన అన్ని రిజిస్టర్ లను వెంట తీసుకు వెళ్లాలని చెప్పారు. దరఖాస్తు స్వీకరించిన తర్వాత దరఖాస్తుదారులకు రశీదు ఇవ్వాలని, దరఖాస్తులను ఆయా కేటగిరీల వారీగా విభజించి ప్రతిరోజు దరఖాస్తులకు సంబంధించిన వివరాలను తెలియజేయాలని ఆదేశించారు. అంతేకాక చిన్న మండలాలలో దరఖాస్తులు తక్కువగా వచ్చిన చోట చదివి సిద్ధంగా ఉంచుకోవాలని,దరఖాస్తులు అన్నింటిని జాగ్రత్తగా భద్రపరచాలని అన్ని అంశాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్ని రిజిస్టర్లు జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇతర రెవెన్యూ అంశాలను సమీక్షి స్తూ... రాష్ట్ర ప్రభుత్వం జూన్, జూలై, ఆగస్టు మాసాల కు సంబంధించి రేషన్ బియ్యాన్ని ఒకేసారి లబ్ధిదారులకు ఇవ్వాలని ఆదేశించినందున 3 నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి పంపిస్తున్నారని, తహసిల్దార్లు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, రేషన్ బియ్యాన్ని చౌక ధరల దుకాణాల లోనే ఉంచేలా చర్యలు తీసుకోవాలని, 3 నెలల బియ్యం పంపిణీ విషయాన్ని అందరికీ తెలియజేసి తీసుకు వెళ్ళాలా చూడాలని కోరారు. బియ్యం అందుబాటులో ఉండేలా చూడాలని, ఈ విషయంపై తక్షణమే డీలర్లతో సమావేశం నిర్వహించాలని ,సన్న బియ్యం పంపిణీ పై ఎట్టి పరిస్థితులలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 2 న గ్రామస్థాయి మొద లుకొని, జిల్లా కేంద్రం వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు . రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల నిర్వహణ పై ముందే గ్రామాలలో ప్రచారం చేయాలని చెప్పారు. దరఖాస్తులను ఏవిధంగా పూరించాలో వివరించారు.ప్రతి దరఖాస్తుకు గ్రామాల వారిగా రసీదు ఇవ్వాలని, దరఖాస్తులు కేటగిరీ వారీగా విభజించుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి కార్యాలయం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులు, ప్రజావాణి ఫిర్యాదులు, కోర్టు కేసులు,ప్రజావాణి పిటిషన్లు, ఎలక్షన్ కు సంబంధించిన విషయాలపై సమీక్షి ంచారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,నల్గొండ ఆర్ డి ఓ అశోక్ రెడ్డి ,దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి లు మాట్లాడారు. పైలెట్ మండలం నకిరేకల్ తహసిల్దార్ జహీర్ నకిరేకల్ మండలంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల అనుభవాలను సమావేశానికి హాజరైన వారికి తెలియజేశారు.

